ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
రాజన్న సిరిసిల్ల
జిల్లా వార్తలు
3★★★
శనివారం 17 ఫిబ్రవరి 2024

కదంతొక్కిన కార్మికులు 6
ఆర్డీవో కార్యాలయం ఎదుట మహాధర్నా

6 ఆటో కార్మికులకు
ఉపాధి కల్పించాలి



ఉపాధిహామీ యాక్షన్‌ప్లాన్ సిద్ధం

- 2024 - 2025కు లేబర్ బడ్జెట్‌లో 27.55 లక్షల పనిదినాల లక్ష్యం
- వంద రోజులు ఉపాధి పొందిన కుటుంబాలు 611
- జిల్లాలో సరాసరి కూలీ రూ.198.10
- పనుల గుర్తింపునకు గ్రామసభలు పూర్తి
- జిల్లాలో 1.98 లక్షల మంది ఉపాధి కూలీలు

(ఆంధ్రజ్యోతి సిరిసిల్ల)

ఉపాధిహామీ పథకంలో 2024 - 2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి అధికారులు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో కూలీల వలసల నివారణ లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వ పథకం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేస్తోంది. గ్రామాల్లోని కూలీలు వలసలు వెళ్లకుండా నియంత్రిస్తూ వారికి ఉన్న గ్రామంలోనే ఉపాధి కల్పించడానికి పనులు చేపడుతున్నారు. జిల్లాలో 2024 - 2025 ఆర్థిక సంవత్సరానికి కూలీల బడ్జెట్ రూపకల్పనలో జిల్లాలోని 255 గ్రామాల్లో గ్రామ సభలను నిర్వహించి పనులను గుర్తించారు. గతంలో ఉపాధి పనులు ఇష్టానుసారంగా జరిగిన క్రమంలో కేంద్ర ప్రభుత్వం పాత విధానానికి స్వస్తి పలికి కొత్త విధానాన్ని ముందుకు తీసుకొచ్చింది. ఉపాధి పనులపై సామాజిక తనిఖీలతో కేంద్రం, పూర్తిగా నిఘాను పెంచింది. ఇప్పటికే నేషనల్ ఇన్‌ఫర్మెటిక్ సెంటర్ ఎన్ఐసీ సర్వర్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఉపాధిహామీ కూలీలకు వారి ఖాతాల్లోనే నేరుగా కూల డబ్బులను జమ చేస్తోంది. గత ప్రణాళికలో ఏకకాలంలో అనేక పనులు తీసుకున్న ఆయా గ్రామాల్లో 20 పనులను మాత్రమే ప్రారంభించి పూర్తి చేసే వెసులుబాటు కల్పించారు. ఒక పని పూర్తయిన తరువాతే మరో పని చేపట్టే విధంగా ఆదేశాలు ఉన్నాయి.

● ఉపాధి పనిదినాల లక్ష్యం

జిల్లాలో ఉపాధిహామీ కూలీలకు 2024- 2025 సంవత్సరానికి 27 లక్షల 55 వేల 773 పనిదినాలు కల్పించాలనే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో ఏప్రిల్ మాసంలో 4,06,188 పనిదినాలు కల్పించాలని నిర్ణయించారు. మే వరకు 8,28,737 పనిదినాలు, జూన్ వరకు 10,93,321 పనిదినాలు, జూలై వరకు 12,24,197 పనిదినాలు, ఆగస్టు వరకు 13,38,739 పనిదినాలు, సెప్టెంబరు వరకు 14,48,308 పనిదినాలు, అక్టోబరు వరకు 15,65,972 పనిదినాలు, నవంబరు వరకు 17,06,216 పనిదినాలు, డిసెంబరు వరకు 18,73,535 పనిదినాలు, జనవరి వరకు 20,82,249 పనిదినాలు, ఫిబ్రవరి వరకు 2373158 పనిదినాలు, మార్చి వరకు పూర్తిగా 27,55,773 పనిదినాలు లక్ష్యాన్ని పూర్తి చేసే విధంగా యాక్షన్‌ప్లాన్ సిద్ధం చేశారు.

2024-25 ఆర్థిక సంవత్సరం లేబర్ బడ్జెట్ పనిదినాలు

మండలం	పనిదినాలు
బోయినపల్లి	1,62,160
చందుర్తి	2,61,201
ఇల్లంతకుంట	2,62,738
గంభీరావుపేట	3,66,711
కోనరావుపేట	3,28,709
ముస్తాబాద్	2,75,592
రుద్రంగి	68,568
తంగళ్లపల్లి	3,20,100
వీర్నపల్లి	2,10,000
వేములవాడ	55,350
వేములవాడ రూరల్	1,45,700
ఎల్లారెడ్డిపేట	2,98,944
మొత్తం	27,55,773

● ఇప్పటి వరకు 5.91 లక్షల పనిదినాలు పూర్తి

జిల్లాలో 2023-24 సంవత్సరానికి సంబంధించి లేబర్ బడ్జెట్‌లో 25.66 లక్షల పనిదినాల్లో 15.91 లక్షల పనిదినాలు పూర్తి చేశారు. గతేడాది 2022-23 సంవత్సరంలో 35.38 లక్షల పనిదినాలకు 25.20 లక్షల పనిదినాలు కల్పించారు. ప్రస్తుతం ముగుస్తున్న ఆర్థిక సంవత్సరంలో రూ.70.23 కోట్లు ఖర్చు చేశారు. కూలీలకు వేతనాల కింద రూ.33.71 కోట్లు ఖర్చు చేశారు. మెటీరియల్ కింద రూ.32.50 కోట్లు, ఇతర ఖర్చులు రూ.4.01 కోట్లు ఖర్చు చేశారు. ప్రస్తుతం జిల్లాలో ఉపాధి కూలీలు సరాసరి రోజు కూలీ రూ.198.10 పొందుతున్నారు. 611 కుటుంబాలు వంద రోజుల పనిదినాలను పూర్తి చేశాయి.


● జిల్లాలో 1.98 లక్షల కూలీలు

జిల్లాలో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో 97 వేల జాబ్ కార్డులు ఉండగా కూలీలు 1.98 లక్షల మంది ఉన్నారు. 2022-23లో 50,537 కుటుంబాల్లో 74,412 మంది కూలీలకు ఉపాధి సమకూర్చారు. ప్రస్తుతం ముగుస్తున్న 2023-24 సంవత్సరంలో 39,493 కుటుంబాల్లో 54,243 మంది కూలీలకు ఉపాధి కల్పించారు. గ్రామాల్లో నిరంతరం ఉపాధి హామీ పనులు కొనసాగుతుండడంతో గ్రామీణులకు ఉన్న ఊరిలోనే ఉపాధి లభిస్తోంది.

● జిల్లాలో వేగంగా ఉపాధి పనులు

జిల్లాలో ఉపాధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం అనేక మార్పులు తీసుకొచ్చిన దానికి అనుగుణంగానే పనులు వేగంగా చేస్తున్నారు. నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టమ్ ద్వారా పనులను వెంట వెంట నమోదు చేస్తున్నారు. జిల్లాలో ఫిబ్రవరి వరకు డ్రైయింగ్ ప్లాట్‌ఫాంలు 1681 పనులు మంజూరవగా 780 ప్రగతిలో ఉండగా రూ.2.18 కోట్ల ఖర్చుతో 361 పూర్తి చేశారు. పశువుల పాకల నిర్మాణాలు 1301 మంజూరు కాగా రూ.3.69 కోట్లు ఖర్చు చేసి 586 పనులు పూర్తి చేయగా 297 కొనసాగుతున్నాయి. గొర్రెలు, మేకల పాకల నిర్మాణాలు 424 మంజూరవగా రూ.97.05 లక్షలు ఖర్చు చేసి 21 పూర్తి చేయగా 171 పనులు కొనసాగుతున్నాయి. మ్యాజిక్ సోప్ పీట్‌లు 34,667 మంజూరవగా రూ.18.01 కోట్లు ఖర్చు చేసి 29 196 పూర్తి కాగా 593 పనులు ప్రగతిలో ఉన్నాయి. పాంపాండ్‌లు 2167 మంజూరవగా రూ.15.97 కోట్లతో 1301 పూర్తి చేశారు. 553 పనులు ప్రగతిలో ఉన్నాయి. గ్రామ సంతలు జిల్లాలో 20 మంజూరవగా రూ.25.36 లక్షలతో రెండు మాత్రమే పూర్తి చేశారు. నాలుగు ప్రగతిలో ఉండగా 14 పనులు పెండింగ్‌లో ఉన్నాయి. 267 పల్లెల్లో రూ.3.53 కోట్లతో పల్లె ప్రకృతి వనాలను పూర్తి చేశారు. మన ఊరు-మన బడిలో పాఠశాలల్లో వంట గదులు 75 మంజూరవగా 66 పనులను ప్రారంభించి 46 పనులను పూర్తి చేశారు. రూ.93.20 లక్షలు ఖర్చు చేశారు. మొదటి విడతలో మూత్ర శాలల నిర్మాణాలు 103 మంజూరవగా 83 పనులు ప్రారంభించి 67 పనులు పూర్తి చేశారు. రూ.84 లక్షలు ఖర్చు చేశారు. పాఠశాలల ప్రహరీ నిర్మాణాలు 70 మంజూరవగా 60 పనులు ప్రారంభించి 38 పూర్తి చేశారు. రూ.1.97 కోట్లు ఖర్చు చేశారు. జిల్లాలో వీటితోపాటు రూ.6.13 కోట్లతో 255 కంపోస్ట్ షెడ్‌లు, 255 వైకుంఠధామాలు పనులను రూ.28.90 కోట్లు ఖర్చు చేసి పూర్తి చేశారు.

కుల గణన సామాజిక, ఆర్థిక మార్పునకు పునాది



అసెంబ్లీలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, ఫిబ్రవరి 16 : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న కుల గణన కార్యక్రమం దేశంలో సామాజిక, ఆర్థిక మార్పునకు పునాది వేస్తోందని వేములవాడ శాసనసభ్యుడు, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం అసెంబ్లీలో జరిగిన అకౌంట్ బడ్జెట్ చర్చలో భాగంగా ఆయన మాట్లాడారు. సమాజంలో వెనుకబడిన తరగతులను గుర్తించి వెనుకబాటుతనాన్ని రూపుమాపడానికి కుల గణన కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచడానికి, వెనుకబడిన తరగతుల సమకాలిన అంశాల పరిష్కారానికి సైతం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రివర్గం కలిసి బీసీల అభ్యున్నతి కోసం ఈ సాహసోపేతమైన నిర్ణయాన్ని తీసుకున్నారని, బీసీ సమాజానికి ఇది గుర్తుండిపోయే రోజు అన్నారు. ఒక అంచనా ప్రకారం బీసీ జనాభా 50 శాతం నుంచి 60 శాతం వరకు పెరిగిందని, దానికి అనుగుణంగా కులగణన ద్వారా విద్య, వైద్యపరమైన వెనుకబాటుతనాన్ని రూపుమాపేందుకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఎన్నికల ముందు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు క్యాబినెట్లో సమగ్రంగా చర్చించి కుల గణనపై నిర్ణయం తీసుకున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ కట్టుబడి ఉంటుందని ఆది శ్రీనివాస్ అన్నారు.

కలెక్టర్‌ను కలిసిన మున్సిపల్ కమిషనర్



కలెక్టర్‌తో మున్సిపల్ కమిషనర్ లావణ్య

సిరిసిల్ల, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్‌గా బదిలీపై వచ్చిన లావణ్య శుక్రవారం కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ పూజారి గౌతమిని మర్యాదపూర్వకంగా కలిశారు. లావణ్య హైదరాబాద్ జీహెచ్ఎంసీలో అసిసెంట్ ఎస్టేట్ ఆఫీసర్‌గా పని చేస్తుండగా సాధారణ బదిలీల్లో సిరిసిల్లకు వచ్చారు.

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 16: మహిళలు రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలని డీపీఎం సుధారాణి అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సెర్ప్, కావేరి మండల సమాఖ్య కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన వీవోఏలకు జాతీయ గ్రామీణ జీవనోపాదుల విభాగంలో భాగంగా 'లఖ్‌పతి దీదీ' పథకంపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సుధారాణి మాట్లాడుతూ స్వయం సహాయక సంఘంలోని సభ్యులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న రుణాలను వినియోగించుకోవాలని, ఆర్థికంగా బలోపేతం కావాలని అన్నారు. పేద కుటుంబాలకు అందించే రుణాలతో ఆదాయం సమకూరేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంలు సుదర్శన్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

టాలెంట్ టెస్ట్‌లను సద్వినియోగం చేసుకోవాలి

సిరిసిల్ల కలెక్టరేట్, ఫిబ్రవరి 16 : ఈ నెల 19, 20వ తేదీల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పదతరగతి విద్యార్థులకు నిర్వహించనున్న టాలెంట్ టెస్ట్‌లను సద్వినియోగం చేసుకోవాలని డీఈవో రమేష్‌కుమార్ అన్నారు. కలెక్టరేట్‌లోని విద్యాశాఖ కార్యాలయంలో శుక్రవారం టాలెంట్ టెస్ట్ కరపత్రాలను ఆవిష్కరించారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు, పరీక్షలపై భయాన్ని పోగొట్టేందుకు ఇలాంటి పరీక్షలు దోహదపడుతాయన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మంద అనిల్, మాల్లారపు ప్రశాంత్, జిల్లా ఉపాధ్యక్షుడు గుండెల్లి కళ్యాణ్, జూలపల్లి మనోజ్, కుర్ర రాకేష్, ఆదిత్య అనిల్, అంజి తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి ఎస్సై బాధ్యతలు స్వీకరణ

తంగళ్లపల్లి, ఫిబ్రవరి 16: తంగళ్లపల్లి ఎస్సైగా సుధాకర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇల్లంతకుంటలో విధులు నిర్వహిస్తున్న సుధాకర్‌ను తంగళ్లపల్లికి బదిలీపై వచ్చారు. తంగళ్లపల్లి ఎస్సై ప్రశాంత్‌రెడ్డిని ఇల్లంతకుంటకు బదిలీ అయ్యారు. బాధ్యతలు స్వీకరించిన ఎస్సై సుధాకర్‌కు పలువురు అభినందనలు తెలిపారు.

వ్యవసాయ కళాశాలలో రైతులకు శిక్షణ

తంగళ్లపల్లి, ఫిబ్రవరి 16: హైడ్రోపోనిక్స్ సాగు విధానంతో తక్కువ స్థలంలో సాగుచేసి అధిక దిగుబడి పొందవచ్చని అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ భవ్యశ్రీ అన్నారు. శుక్రవారం తంగళ్లపల్లి మండలం జిల్లెల్ల శివారులోని బాబు జగ్జీవన్‌రామ్ వ్యవసాయ కళాశాలలో రైతులకు హై డ్రోపోనిక్స్ సాగు విధానంపై ఒక్క రోజు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణలో జిల్లెలకు చెందిన 30 మంది రైతులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన సేవలు అందించాలి

చందుర్తి, ఫిబ్రవరి 16 : రోగులకు మెరుగైన సేవలు అందించాలని ఎంపీపీ బైరగోని లావణ్య రమేష్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి వైద్య సేవలు మరింత విస్తృతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు బత్తుల కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

రాజన్న సేవలో యావత్మాల్ జిల్లా ఎస్పీ

వేములవాడ, ఫిబ్రవరి 16 : వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారిని మహారాష్ట్రలోని యావత్మాల్ జిల్లా ఎస్పీ రజనీకాంత్ దర్శించుకున్నారు. శుక్రవారం సాయంత్రం ఆయన కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో అర్చకులు ఆశీర్వచనం, ఆలయ ప్రొటోకాల్ విభాగం సూపరింటెండెంట్ సిరిగిరి శ్రీరాములు స్వామివారి ప్రసాదం అందజేశారు.

మహిళలు, చిన్నారుల సంరక్షణే ప్రధాన ధ్యేయం



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎస్పీ అఖిల్ మహాజన్

సిరిసిల్ల క్రైం, ఫిబ్రవరి 16: మహిళలు, చిన్నారుల సంరక్షణే ప్రధాన ధ్యేయమని ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. సిరిసిల్ల పట్టణంలోని శ్రీనగర్‌కాలనీలో మహిళల భద్రత కోసం ఏర్పాటు చేసిన భరోసా కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలకు తక్షణ పరిష్కారం చూపడమే లక్ష్యంగా భరోసా సెంటర్ సేవలు అందిస్తుందన్నారు. భరోసా కేంద్రం ద్వారా వివిధ పోలీస్‌స్టేషన్‌లలో నమోదైన పోక్సో, అత్యాచార కేసులకు సంబంధించి కౌన్సెలింగ్ నిర్వహించడంతోపాటు సిడబ్ల్యూసీ ద్వారా బాధిత మహిళలకు షెల్టర్ కల్పిస్తామన్నారు. మహిళలు, యువతులు, బాలికలు అన్యాయానికి గురైనపుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకొచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ట్రైనీ ఎస్పీ రాహుల్‌రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ ఉదయ్‌రెడ్డి, టౌన్ సీఐ రఘుపతి, ఆర్ఐ యాదగిరి, భరోసా కేంద్రం రిసెప్షనిస్ట్ మల్లీశ్వరీ, సపోర్ట్ పర్సన్ అనంత, షీటీమ్ ఏఎస్సై ప్రమీల పాల్గొన్నారు.

ఫాజుల్‌నగర్ రిజర్వాయర్‌కు ఎల్లంపల్లి నీరు



పూజలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

వేములవాడ రూరల్, ఫిబ్రవరి 16: ఫాజుల్‌నగర్ మినీ రిజర్వాయర్ చెరువుకు శుక్రవారం ఎల్లంపల్లి నీళ్లు చేరుకున్నాయి. వాతావరణం మారుతున్న దృష్ట్యా సాగు నీటి అవసరాల నిమిత్తం ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వినతి మేరకు ఎల్లంపల్లి నీటిని విడుదల చేసినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఫాజుల్‌నగర్‌కు చేరుకున్న ఎల్లంపల్లి నీటికి కాంగ్రెస్ నాయకులు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు రంగు వెంకటేశం, బొడ్డు శంకరవ్వరాములు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వకులాభరణం శ్రీనివాస్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు వంగపెల్లి మల్లేశం, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రొండి రాజు నాయకులు కొండవుని తిరుపతి, గుడిసె శంకర్, మోతి , బండ శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, సంపత్, సురేష్ రేకబ్, తిరుపతి రెడ్డి, ఎం.రెడ్డి రొండల్ రెడ్డి, శీలం లింగ రెడ్డి, గుడిసె రాజేంద్ర ప్రసాద్, పొన్నం సత్యం, గట్టు కాశీ, గడ్డం శేఖర్, ఎం.రెడ్డి తిరుపతి రెడ్డి, రమణ రెడ్డి, ఉప్పరి పెద్దులు, కొట్టె గంగసాగర్, ప్రవీణ్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పదోతరగతి, ఇంటర్ పరీక్షలపై దృష్టి సారించాలి

- తాగునీటి ఎద్దడిపై చర్యలు - జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ - జడ్పీ స్థాయీ సంఘాల సమావేశాలు



సమావేశంలో జడ్పీ చైర్‌పర్సన్ అరుణ

సిరిసిల్ల, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): పదోతరగతి, ఇంటర్ పరీక్షలపై ప్రత్యేక దృష్టి సారించాలని జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ అన్నారు. శుక్రవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో విద్య, వైద్యం, ప్రణాళిక, ఆర్థిక, గ్రామీణాభివృద్ధి, నిర్మాణ పనులు, మహిళా సంక్షేమం, స్థాయీ సంఘాల సమావేశాలకు జడ్పీ చైర్‌పర్సన్ అరుణ, వ్యవసాయ సంఘానికి వైస్ చైర్మన్ సిద్ధం వేణు, సాంఘీక సంక్షేమంపై బోయినపల్లి జడ్పీటీసీ కత్తెర పాక ఉమ అధ్యక్షత వహించారు. సంబంధిత శాఖల అధికారులు ప్రగతి నివేదికలను అందించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ పరీక్షల నిర్వహణ సక్రమంగా జరిగే విధంగా వసతులను విద్యార్థులకు కల్పించాలన్నారు. వేసవి వస్తున్న నేపథ్యంలో తాగునీటి ఎద్దడి రాకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ఆసుపత్రి, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని సూచించారు. సిరిసిల్ల నేత కార్మికులకు ప్రభుత్త ఆర్డర్లపై చర్చించారు. ఈ సమావేశంలో జడ్పీటీసీలు గట్ల మీనయ్య, నాగం కుమార్, ఏశ వాణి, గుండం నర్సయ్య, గుగులోతు కళావతి, కో అప్షన్‌సభ్యులు అహ్మద్‌పాషా, చాంద్, జడ్పీ సీఈవో ఉమారాణి, డిప్యూటీ సీఈవో గీత, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

బదిలీలు సహజం.. సేవలు శాశ్వతం



గౌతంరెడ్డిని సన్మానిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్, జడ్పీటీసీలు

సిరిసిల్ల, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగ నిర్వహణలో బదిలీలు సహజమని, అందించిన సేవలు శాశ్వతంగా నిలిచిపోతాయని జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ అన్నారు. శుక్రవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో జగిత్యాలకు బదిలీపై వెళ్తున్న జడ్పీ సీఈవో గౌతంరెడ్డిని చైర్‌పర్సన్‌తోపాటు జడ్పీటీసీలు, అధికారులు సన్మానించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ గౌతంరెడ్డి అంకితభావంతో పనిచేశారన్నారు. గౌతంరెడ్డి ఉద్యోగ ప్రస్థానం కోనరావుపేట మండలంలోనే మొదలైందని సిరిసిల్ల జిల్లాకు మొదటి జడ్పీ చైర్‌పర్సన్‌గా ఎన్నికయితే మొదటి సీఈవోగా గౌతంరెడ్డి వచ్చారన్నారు. జిల్లాలో ఎంతో సమర్థవంతంగా డీఆర్డీవో, అదనపు కలెక్టర్‌గా అదనపు బాధ్యతలు కూడా నిర్వహించారన్నారు. మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, జడ్పీటీసీలు కత్తెర పాక ఉమ, గట్ల మీనయ్య ఏశ వాణి, గుండం నర్సయ్య, గుగులోతు కళావతి, చాంద్‌పాషా, అహ్మద్, జడ్పీ సీఈవో ఉమారాణి, డీఆర్డీవో శేషాద్రి, డిప్యూటీ సీఈవో గీత తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతల స్వీకరణ

సిరిసిల్ల టౌన్, ఫిబ్రవరి 16 : సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్‌గా బదిలీపై వచ్చిన లావణ్య శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎండీ అయాజ్ బదిలీపై వెళ్లారు. కార్యాలయంలోని కమిషనర్ చాంబర్‌లో కమిషనర్ లావణ్యను కౌన్సిలర్లు, నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గుండ్లపెల్లి నీరజాపూర్ణచందర్, దిడ్డి మాధవిరాజు, మాజీ కౌన్సిలర్ పూర్ణచందర్, నాయకులు దిడ్డి రాజు, గుండ్లపల్లి గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

మేళాను సద్వినియోగం చేసుకోవాలి

రుద్రంగి, ఫిబ్రవరి 16 : పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డ్రైవింగ్ లైసెన్స్ మేళాను 18 సంవత్సరాలు నిండిన యువత సద్వినియోగం చేసుకోవాలని చందుర్తి సీఐ కిరణ్ కుమార్ అన్నారు. రుద్రంగి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం డ్రైవింగ్ లైసెన్స్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ కిరణ్ కుమార్ మాట్లాడుతూ వాహనదారులు లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై సిరిసిల్ల అశోక్ పాల్గొన్నారు.

వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

- ఇంటింటికి నిత్యం నీటిని సరఫరా చేయాలి
- కలెక్టర్ అనురాగ్ జయంతి



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్

సిరిసిల్ల కలెక్టరేట్, ఫిబ్రవరి 16: వేసవి కాలంలో తాగునీటికి ఇబ్బందులు, సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని, ఇంటింటికి నిత్యం నీరు సరఫరాల అయ్యాలేలా చూడాలని సంబంధిత అధికారులను కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. కలెక్టరేట్‌లో శుక్రవారం జిల్లాలోని అన్ని మండలాల ఎంపీడీవోలు, ఎంపీవోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రామాల్లో తాగునీటి సరఫరా, పారిశుధ్య పనుల నిర్వహణ, ఇంటిపన్నుల వసూళ్ల తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామాల్లో తాగునీటి సరఫరాలో ఇబ్బంది కాకుండా సరఫరా చేసేందుకు ప్రణాళికతో ముందుకు వెళ్లాలని సూచించారు. నీటిట్యాంక్‌లు, పైప్‌లైన్‌లలో లీకేజీలు, కనెక్షన్లు ఇవ్వకపోవడం వంటి సమస్యలను ఏమైనా ఉంటే గుర్తించాలన్నారు. చిన్నచిన్న సమస్యలు ఉంటే స్థానికంగానే పరిష్కరించాలని సూచించారు. ఎక్కువ ప్రభావితం చూపే విధమైన సమస్యలు ఉంటే మండల స్పెషల్ అధికారులు, ఎంపీడీవోలు కలిసి దానిపై దృష్టిపెట్టాలని సమస్యను పరిశీలించి పరిష్కరించాలని మరమ్మతు, ఇతర పనులను వచ్చే వారంలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ వేసవి కాలంలో ఎక్కడా తాగునీటి సమస్యలు లేకుండా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఇప్పటి నుంచే సరైన ప్రణాళికలతో అధికారులు ఉండాలన్నారు. ప్రతి ఇంటికి నీరు సరఫరా అయ్యేలా చూడాలన్నారు. బోర్‌ల ద్వారా నీటిని అందించవద్దని సూచించారు. తప్పనిసరి పరిస్థితుల్లో మాత్రమే బోర్‌లపై ఆధారపడాలని ఆదేశించారు. అలాగే మంచినీటిని రోజు క్లోరినేషన్ చేయించాలని, ప్రతీ పది రోజులకు ఒక్కసారి మంచినీటి ట్యాంక్‌లను శుభ్రం చేయించాలని ఆదేశించారు. రోడ్ల పై చెత్తాచెదారం ఉండకూడదని, మురికి కాలువల్లో సిల్ట్‌ను తొలగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌తో ఇళ్లనుంచి చెత్తను సేకరించి వేరు చేసి ప్రజలు ఇచ్చేలా అవగాహన కల్పించాలన్నారు. ఇంటి,నల్లా పన్నులు తక్కువ వసూళ్లు చేసిన గ్రామాల్లో స్పెషల్ అధికారి పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేకంగా మాట్లాడి వంద శాతం పన్నులు వసూళ్లు అయ్యేలా చూడాలని అన్నారు. స్థలాలల్లో అక్రమ నిర్మాణాలపై దృష్టి పెట్టాలని సూచించారు. జిల్లాలో 238 వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలకు సంబంధించిన వివరాలను పంపించాలని సూచించారు.

ఉపాధి కూలీలకు సౌకర్యాలు కల్పించాలి

ఉపాధిహామీ పథకం కింద పనులు చేపట్టేందుకు వచ్చే కూలీలకు అన్ని మౌలిక సౌకర్యాలను కల్పించాలని అధికారులను ఆదేశించారు. పని చేసే చోట కూలీలకు తాగునీటితోపాటు ఓఆర్ఎస్ ప్యాకెట్‌లు అందుబాటులో ఉంచాలన్నారు. వైద్యసిబ్బంది అందుబాటులో ఉంచాలన్నారు. కూలీలకు వంద రోజులు పనులు కల్పించాలని వేతనాలు వచ్చేలా చూడాలన్నారు. మొక్కలు ఎండిపోకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, జడ్పీ సీఈవో ఉమరాణి, డీఆర్‌డీవో శేషాద్రి, డీపీవో వీర బుచ్చయ్య, మిషన్ భగీరథ ఈఈలు విజయ్, జానకి తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

కావలెను
కరీంనగర్ పట్టణంలోని మెడికల్ ఏజెన్సీలో పనిచేయుటకు యువతీ, యువకులు కావలెను. అర్హత : 7th to 10th క్లాస్ సంప్ర : 98492 26222
AJK- 158895

సెక్యూరిటీ గార్డ్స్ కావలెను
వేములవాడ, హుజురాబాద్, మానకొండూర్, బావుపేట, కొత్తపల్లి ఏరియాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం: 12,000/-, (ఫ్రీ రూం + భోజనం). సెల్ : 9346479856, 88859 17101
AJK- 185604

3 + 2 స్కీం కలదు


పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధంలేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా / ఇతరత్రా నమ్మించబడిన / క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు.
పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనలకై సంప్రదించండి
కరీంనగర్ :- సెల్ : 99854 10640
జగిత్యాల :- సెల్: 99854 11262
మెట్‌పల్లి :- సెల్: 70131 42966
వేములవాడ, సిరిసిల్ల :- సెల్: 99854 11063
పెద్దపల్లి :- 95509 00238

A VI ANAND FANTASY From the Director of
SUPER HIT నేడే చూడండి



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15



మీ అభిమాన థియేటర్లలో

SUPER HIT నేడే చూడండి



దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ 70 ఎంఎం - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
వెంకటేశ్వర 70 ఎంఎం - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
BHAVANI FILMS 9848028739

విజయవంతమైన 2వ వారం
BLASTING BLOCKBUSTER



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.15,2.15,6.00,9.15
GLOBAL CINEMAS LLP

ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలకు దరఖాస్తుల ఆహ్వానం

● లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఆంజనేయులు

కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 16: జిల్లా స్థాయి ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల పోటీలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా లీడ్ బ్యాంక్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఆంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు. వ్యాసరచన, నినాదాలు, పోస్టర్ మూడు విభాగాల్లో పోటీలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. 'నేను రాత్రి పూట మిలినీయర్‌గా మారినట్లయితే, నేను ఆ డబ్బును ఎలా ఉపయోగించగలను' అనే అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహించడం జరుగుతుందని, 300 పదాలతో ఇంగ్లీష్, తెలుగు, హిందీ బాషల్లో రాయవచ్చని అన్నారు. 'సమ్మేళనం యొక్క పొదుపు, శక్తి' అనే అంశంపై నినాదాల పోటీని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆంగ్లం, తెలుగు, హిందీ భాషల్లో ఉంటుందని అన్నారు. పోస్టర్ పోటీ 'డిజిటల్, సైబర్ పరిశుభ్రత అనే అంశంపై చేతితో డ్రా లేదా డిజిటల్‌గా కానీ, ఇంగ్లీష్, తెలుగు, హిందీ భాషల్లో వేయవచ్చని అన్నారు. పాల్గొనే వారి పేరు, పాఠశాల, కళాశాల పేరు, పబ్లిక్, ప్రైవేట్, పాల్గొనే వారి వయస్సు, కాంట్రాక్టు నెంబర్ పార్టిసిపెంట్/గార్డియన్‌ది పేరు దరఖాస్తుల్లో పాల్గొనాలని సూచించారు. జిల్లాస్థాయిలో నిర్వహించే ఈ మూడు పోటీల్లో విజేతలకు బహుమతి, సర్టిఫికెట్ ప్రదానం, రాష్ట్రస్థాయిలో బహుమతి, సర్టిఫికెట్‌తో పాటు సన్మానం చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనేందుకు ఈ నెల 22 సాయంత్రం 5 గంటలలోపు కేఎస్ఆర్ లీడ్‌బ్యాంక్ ఈమెయిల్‌కు వ్యాసం, నినాదం, పోస్టర్‌లను పంపించాలని సూచించారు.

హైకోర్టు ఎదుట హాజరైన కరీంనగర్ టూటౌన్ ఎస్‌హెచ్‌వో

హైదరాబాద్, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): ఓ బాధితురాలు ఫిర్యాదు చేసినా ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండా నిర్లక్ష్యం చేసిన వ్యవహారంలో కరీంనగర్ టూటౌన్ ఎస్‌హెచ్‌వో హైకోర్టు ఎదుట హాజరయ్యారు. కరీంనగర్‌లో ఓ జడ్జి కొడుకుపై ఉద్యోగం కోల్పోయిన ఆఫీస్ సబార్డినేట్ ఆరోపణలకు సంబంధించి నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను హైకోర్టుకు అందజేశారు. తాము ఆదేశించినా ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడంపై సదరు ఎస్‌హెచ్‌వోపై రెండురోజుల కింద హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. హైకోర్టు ఆదేశాల మేరకు ఎస్‌హెచ్‌వో శుక్రవారం చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ అనిల్‌కుమార్ ధర్మాసనం ఎదుట హాజరై వివరణ ఇచ్చారు. వాదనలు నమోదు చేసుకున్న ధర్మాసనం.. ఫిర్యాదుదారు (పిటిషనర్) ప్రవర్తన సైతం బాగాలేకపోవచ్చు.. ఉద్యోగం పోయిన తర్వాతే ఆమె ఫిర్యాదు చేసి ఉండొచ్చు. కానీ ఆ అంశాల మెరిట్స్‌పై మేం ఎలాంటి వ్యాఖ్య చేయడం లేదు. అవన్నీ దర్యాప్తులో తేలాలి. కానీ నమోదు చేయదగ్గ నేరానికి (కాగ్నిజబుల్ అఫెన్స్) సంబంధించి పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడం తీవ్రమైన అంశం. ఒక మహిళ పోలీస్‌స్టేషన్‌కు ఎందుకు వస్తుంది. అది టూరిస్టు కేంద్రం లేదా సినిమా థియేటర్ కాదు కదా? ఉదయం 11 గంటల నుంచి 4 గంటల వరకు వేచి ఉంచి ఫిర్యాదు ఇవ్వలేదని చెప్పడం సరికాదు. పౌరులు ఎలాంటి భయం లేకుండా పోలీస్‌స్టేషన్ వచ్చేలా వర్క్‌షాప్ పెట్టేలా డీజీపీకి సూచించండి' అని ధర్మాసనం పేర్కొంది. ఫిర్యాదు చేసినప్పుడు ఎఫ్ఐఆర్ నమోదు చేయక పోవడానికి కారణాలను వివరిస్తూ లిఖితపూర్వక వివరణ సమర్పించాలని సదరు పోలీసు అధికారికి హైకోర్టు ఆదేశాలు జారీచేసింది. విచారణను రెండువారాలకు వాయిదా వేసింది.

తండ్రిని హతమార్చిన తనయుడు

పెద్దపల్లి రూరల్, ఫిబ్రవరి 16: పెద్దపల్లి మండలంలోని హన్మంతునిపేట్ గ్రామానికి చెందిన యాదగిరి ఓదెలు (55)ను అతని కుమారుడు రాజు కత్తితో పొడిచి హత్య చేసాడు. సంఘటనపై సమాచారం అందుకున్న పెద్దపల్లి ఏసీపీ ఎ.కృష్ణ, పెద్దపల్లి సీఐ కృష్ణ, పెద్దపల్లి ఎస్ఐలు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. హత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

పాఠశాల విద్యార్థులకు 'స్నేహిత' అవగాహన కార్యక్రమం

తిమ్మాపూర్, ఫిబ్రవరి16: కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని అలుగునూర్‌లో గల కేంద్రీయ విద్యాలయ, స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్, మండలంలోని రామకృష్ణ కాలనీలో గల గన్నేరువరం మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో కలెక్టర్ ఆదేశాల మేరకు పాఠశాల విద్యార్థులకు స్నేహిత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా రూరల్ సీడీపీఓ సబితా ముఖ్య అతిథిగా హాజరై అవగాహన కల్పించారు. న్యూట్రిషన్ ఫుడ్, బాల్య వివాహాలు, బాల బాలికలు యుక్త వయస్సులో మార్పుల వలన తెలిసి తెలియక తప్పుతోవ పడుతున్నారని అన్నారు. మంచి లక్ష్యం ఏర్పాటు చేసు కొని విద్యార్థులు ముందుకు వెళ్లాలన్నారు. విద్యార్థులకు ఇంటర్నెట్ వినియోగంపై అవగాహన ఉండాలని, స్మార్ట్ ఫోన్, ఇంటర్నెట్ వినియోగంలో పిల్లలు జాగ్రత్తగా ఉండాలన్నారు. సోషల్ మీడియాలో అపరిచితులతో స్నేహం చేయవద్దని సూచించారు. విద్యార్థులు చెడు అలవాట్లకు గురి కాకుండా మంచి మార్గాన్ని ఎంచుకోవాలని సూ చించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా కో ఆర్డినేటర్ సంపత్, ఏసిడిపిఓ అరవింద, ప్రిన్సిపాల్స్ వామన్ రావు, మధుసూధన్, సూపర్‌వైజర్లు శ్రీలత, పద్మ, పంచాయతీ కార్యదర్శి మహేందర్, సోషల్ వర్కర్ రమేష్, ఏఎన్ఎం రోజా, షీ టీం విజయమణి ఉన్నారు.

సమ్మక్క జాతరకు ఆర్టీసీ ఆర్ఎం గేట్‌మీటింగ్

భగత్‌నగర్, ఫిబ్రవరి 16: ఈ నెల 18 నుంచి జరిగే సమ్మక్క సారలమ్మ జాతరను పురస్కరంచుకుని శుక్రవారం ఆర్టీసీ కరీంనగర్‌రీజినల్ మేనేజర్ ఎన్ సుచరిత గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ కుంభమేళాగా అభివర్ణించే మేడారం జాతరను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేని ప్రయాణ అనుభూతిని కల్పించి వారి మన్ననలు పొందాలన్నారు. జాతర సందర్భంగా డ్రైవర్లు బస్సులను ఓవర్‌టేక్ చేయకుండా క్రమ పద్ధతిలో వాహనాలను నడపాలన్నారు. ఎలాంటి ప్రమాదాలకు అవకాశంలేకుండా ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి రీజినల్ మేనేజర్‌లు ఎస్ భూపతిరెడ్డి, కె సత్యనారాయణ, కరీంనగర్-1, 2 డిపో మేనేజర్లు ఎల్ మల్లేశం, విమల్లయ్య, సూపర్‌వైజర్లు నజీర్, వీరస్వామి, విజయలక్ష్మి, తిరుపతి పాల్గొన్నారు.



ఆర్టీసీలో గేట్ మీటింగ్ నిర్వహిస్తున్న ఆర్ఎం సుచరిత



GLOBAL CINEMAS LLP

SUPER HIT నేడే చూడండి
గోదావరి అందాలను అద్భుతంగా చూపించిన చిత్రం




లక్ష్మీకళ సినీప్లెక్స్ ఎ/సి - మూసాపేట్
SKML MOTION PICTURES (GANESH BHARI) 9296509333



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ
11.00,2.00,6.00,9.00
SRIMATHA CREATIONS RELEASE 9396820630

RS PRAVEEN KUMAR BIOPIC
SUPER HIT నేడే చూడండి



మహేశ్వరి - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.35am
PVR గలేరియా - పంజాగుట్ట 10.10am
INOX జీవీకే మాల్ - మదీనగూడ 11.00am
INOX నెక్లస్ సత్య - కావాడిగూడ 11.30am
PRAVEEN IPS MOVIE TEAM 9989522999

భక్తులతో కిక్కిరిసిన రాజన్న క్షేత్రం



భక్తులతో సందడిగా మారిన ఆలయ ప్రాంగణం

వేములవాడ, ఫిబ్రవరి 16 : దక్షిణ కాశీ వేములవాడ రాజరాజేశ్వర క్షేత్రం అశేష భక్తజనంతో కిక్కిరిసి పోయింది. మేడారం సమ్మక్క, సారక్క, జాతర నేపథ్యం లో రాజరాజేశ్వరస్వామివారికి తొలి మొక్కులు చెల్లించు కునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం వేలాది మంది భక్తులు తమ ఇష్ట దైవ మైన రాజరాజేశ్వరస్వామి వారి ని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. తొలుత ఆల య కల్యాణ కట్టలో తలనీలాలు సమర్పించిన భక్తులు ధర్మగుం డంలో పవిత్ర స్నానాలు ఆచరిం చారు. అనంతరం సర్వదర్శనం, శీఘ్రదర్శనం క్యూలైన్ల మీదుగా ఆలయంలోకి చేరుకొని స్వామి వారిని దర్శించుకున్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారికి ప్రీతిపాత్రమైన కోడె మొక్కు చెల్లించుకున్నారు. శుక్రవారం సందర్భంగా గర్భాలయ ప్రవేశం నిలిపివేసి మహా మండపంలో రుద్రాభిషేకం అన్న పూజ తదితర ఆర్జిత సేవలను రద్దు చేశారు. దీంతో క్యూ లైన్‌లు వేగంగా కదిలి భక్తులకు స్వామివారి దర్శనం కలిగే అవకాశం లభించింది. అను బంధ ఆలయ మైన బద్ది పోచమ్మ ఆలయం లోనూ భక్తుల రద్దీ కొనసాగింది. వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకొని బోనం సమర్పించి మొక్కు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు.



స్వామివారిని దర్శించుకున్న భక్తులు

యమధర్మరాజు ఆలయంలో అభిషేకం





స్వామి వారికి పూజలు నిర్వహిస్తున్న అర్చకులు, దర్శనం చేసుకుంటున్న భక్తులు

ధర్మపురి, ఫిబ్రవరి 16:ధర్మపురిలోని యమ ధర్మరాజు ఆలయంలో శుక్రవారం స్వామి వార లకు అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించా రు. భరణి నక్షత్రం సం దర్భంగా ఆలయ వేద పండితులుబొజ్జ రమేష్ శర్మ మంత్రోచ్ఛరణల మధ్య అర్చకులు నేరెళ్ల సంతోష్‌కుమార్, ఒద్ది పర్తి కళ్యాణ్ స్వామి వారికి రుద్రాభిషేకం, ఆయుష్యసూక్తం, యమసూక్త పూర్వక అభిషేకం, హారతి, మంత్రపుష్ప కార్యక్రమాలు నిర్వహించారు. అప మృత్యు నివారణ కోసం అర్చకులు పూజలు నిర్వహించారు. స్థానిక శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి అనుబంధ ఆలయాల్లో కూడ స్వామి వారలను భక్తులు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, అభిషేక్ పౌరోహితులు బొజ్జ సంతోష్‌కుమార్, సంపత్‌కుమార్, రాజగోపాల్, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

వక్ఫ్ బోర్డు రాష్ట్ర చైర్మన్‌గా సయ్యద్ అజ్మతుల్లా హుస్సేన్



సిరిసిల్ల, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): కొత్త ప్రభుత్వంలో రాజన్న సిరిసిల్ల జిల్లాను రాష్ట్ర స్థాయి పదవి వరించింది. ఇప్పటికే వక్ఫ్ బోర్డు డైరెక్టర్లను నియమించగా శుక్రవారం హైదరాబాద్‌లో జిల్లాలోని గంభీరావుపేటకు చెందిన సయ్యద్ అజ్మతుల్లా హుస్సేన్‌ను వక్ఫ్ బోర్డు రాష్ట్ర చైర్మన్‌గా ఎన్ను కున్నారు. అజ్మతుల్లా హుస్సేన్ 23 ఏళ్లుగా కాంగ్రెస్‌లో రాష్ట్ర, జాతీయ స్థాయి పదవుల్లో పనిచేశారు. ప్రస్తుతం కాంగ్రెస్‌లో టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ కన్వీనర్‌గా పని చేస్తున్నారు. యూత్ కాంగ్రెస్ కాంగ్రెస్‌లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, అధికార ప్రతినిధిగా పనిచేశారు. జాతీయ కాంగ్రెస్‌లో ప్రధాన కార్యదర్శిగా, కార్యదర్శిగా, కో ఆర్డినేటర్‌గా, ఉపాధ్యక్షుడిగా పనిచేశారు.దీంతో పాటు ఇతర రాష్ట్రాల్లోనూ వివిధ బాధ్యతల్లో పనిచేసిన అనుభవం ఉంది. వక్ఫ్‌బోర్డు చైర్మన్‌గా అజ్మ తుల్లా నియామకంపై కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

ఆర్టీసీ కార్గో ద్వారా మేడారం సమ్మక్క ప్రసాదం

భగత్‌నగర్, ఫిబ్రవరి 16: మేడారం వెళ్లి సమ్మక్క, సారలమ్మలను దర్శించుకోలేని వారి కోసం ఆర్టీసీ ప్రసాదాన్ని ఇంటి వద్దకే అందించనున్నట్లు ఆర్టీసీ కార్గో ఏటీఎం ఎన్ సదాశివ్ ఒక ప్రకటనలో తెలిపారు. మేడారం వెళ్లలేని భక్తులు 299 రూపాయలు చెల్లించి ప్రసాదం కోసం బుక్ చేసుకోవాలన్నారు. ఈ నెల 25వ తేదీ తర్వాత వారికి ఇంటి వద్దకే అమ్మవారి ప్రసాదం అందించడం జరుగుతుందన్నారు. ఆర్టీసీ కల్పించిన ఈ అవకాశాన్ని భక్తులు వినియోగించుకోవాలని కోరారు.

ఆసుపత్రిపై దాడి : కేసు నమోదు

మెట్‌పల్లి, ఫిబ్రవరి, 16: పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రి, వైద్యుడిపై దాడిన చేసిన వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై చిరంజీవి శుక్రవారం తెలిపారు. ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా గ్రామానికి చెందిన అబ్బూరి చిన్న మల్లయ్య మూడు రోజుల క్రితం మృతి చెందాడు. ఆయన మృతికి వైద్యుడి నిర్లక్ష్యమే కారణమంటూ మృతుడి బంధువులు ఆసుపత్రిలోని ఫర్నీచర్ ధ్వంసం చేసి వైద్యుడిపై దాడి చేశారు. ఆసుపత్రి యాజమాన్యం, వైద్యుడి ఫిర్యాదు మేరకు అబ్బూరి మహేష్‌గౌడ్, అశోక్‌గౌడ్, రాకేష్‌గౌడ్, అల్వాల శ్రీనివాస్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. దాడి ఘటనకు నిరసనగా పట్టణంలోని ఐఎమ్ఏ ఆధ్వర్యంలో ప్రైవేటు ఆసుపత్రులు బంద్ పాటించాయి.

నకిలీ ధ్రువపత్రాల కేసులో పోలీసు కస్టడీకి నిందితులు

కరీంనగర్ క్రైం, ఫిబ్రవరి 16: వివా దంలో ఉన్న భూమికి నకిలీ ధ్రువ పత్రాలు సృష్టించి విక్రయం పేరిట కోటి 37 లక్షలు వసూలు చేసిన కేసులో అరెస్టు అయి జైలులో రిమాండ్‌లో ఉన్న ముగ్గురు నిందితులను కొత్తపల్లి పోలీసులు శుక్రవారం కస్టడీకి తీసుకున్నారు. కరీంనగర్ శివారులోని రేకుర్తిలో వివాదంలో ఉన్న భూమిని నకిలీ పత్రాలతో వేములవాడకు చెందిన గునుకుల రాజిరెడ్డి అనే వ్యక్తికి విక్రయించి అతని వద్ద కోటి 37 లక్షలు కాజేసినట్లు బాధితుడు ఫిర్యాదుతో ఈ నెల 9న 17వ డివిజన్ కార్పొరేటర్ భర్త కోల ప్రశాంత్, 18వ డివిజన్ కార్పొరేటర్ భర్త సుధగోని కృష్ణగౌడ్, మరో వ్యక్తి ఏలేటి భరత్ రెడ్డిలపై కొత్తపల్లి పోలీసులు కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

అప్పటి నుంచి జైలులో ఉన్న ముగ్గురు నిందితుల నుంచి మరింత సమాచారం రాబట్టేందుకు పోలీ సులు కస్టడీ పిటిషన్ వేయగా కోర్టు అనుమతిం చింది. ఈ మేరకు ఒక రోజు కస్టడీకి తీసుకున్నారు. అనంతరం కరీంనగర్ రూరల్ సీఐ ప్రదీప్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు నిందితులు ముగ్గురి ఇళ్లలో సోదాలు నిర్వహించి పలు కీలక డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.



సోదాలకు వెళుతున్న పోలీసులు

ముగిసిన జంగిలి సాగర్ పోలీసు కస్టడీ

మరో వైపున భూకబ్జా, బెదిరిం పులకు సంబంధించిన కేసులో అరెస్టు అయి జైలులో ఉన్న కార్పొరేటర్ జంగిలి సాగర్‌ను మరోమారు కొత్తపల్లి పోలీసులు గురువారం కస్టడీకి తీసుకుని విచారణ అనంతరం శుక్రవారం మళ్లీ జైలుకు తరలించారు.

రాజన్న సేవలో శాసనమండలి డిప్యూటీ చైర్మన్



కోడె మొక్కు చెల్లించుకుంటున్న శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్

వేములవాడ, ఫిబ్రవరి 16: వేములవాడ రాజరాజేశ్వర స్వామిని రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ శుక్రవారం కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. స్వామివారికి ప్రీతిపాత్రమైన కోడె మొక్కు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు ఆశీర్వ చనం, ఆలయ సూపరింటెండెంట్ బి.తిరుపతిరావు, ప్రొటోకాల్ విభాగం సూపరింటెండెంట్ సిరిగిరి శ్రీరాము లు ప్రసాదం అందజేశారు. అంతకుముందు రాజరాజేశ్వర స్వామివారి దర్శనం కోసం వేములవాడకు వచ్చిన శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్‌ను స్థానిక బీఆర్ఎస్ సీనియర్ నేత ఏనుగు మనోహర్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్, యువజన విభా గం నాయకుడు వెంగళ శ్రీకాంత్ గౌడ్, యామ తిరుపతి, పోతు అనిల్, విజయ్ యాదవ్, శ్రీధర్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు.

కరెంట్ మోటార్ల దొంగల ముఠా అరెస్టు



వివరాలు వెల్లడిస్తున్న రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

వేములవాడ రూరల్, ఫిబ్రవరి 16: జిల్లాలో వ్యవసాయ బావుల వద్ద కరెంట్ మోటార్ల దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు సభ్యుల అంతర్ జిల్లా దొంగలను ముఠాను అరెస్టు చేసినట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం వివరాలు వెల్లడించారు. చందుర్తి మండలం జోగాపూర్‌కు చెందిన అజ్గర్ పాషా చెడు వ్యసనాలకు బానిసై సులువుగా డబ్బు సంపాదించాలనుకున్నాడు. తనకు పరిచయమైన వరంగల్ జిల్లా కొత్తగూడ మండలం వెలుబల్లికి చెందిన బానవేణి నాగరాజు, వేములవాడకు చెందిన నీలం మౌనిష్, దండు శ్రీకాంత్‌తో కలిసి జిల్లాలోని వివిధ గ్రామాలలో వ్యవసాయ బావుల వద్ద ఉన్నటువంటి మోటా ర్లను దొంగిలించారు. ఆ మోటార్లను సోహెల్ అనే వ్యక్తికి విక్రయించారు.

వచ్చిన డబ్బుతో జల్సాల చేసుకు న్నారు. దొంగతనం చేసిన మోటార్లను సోహెల్‌కు ఇచ్చి రావడానికి కార్లు అద్దెకు తీసుకొని వెళ్లే వారు. దొంగతనం చేసిన కరెంటు మోటార్లను శుక్రవారం కారులో కామారెడ్డికి వెళ్లి అమ్మాలనుకున్నారు. మర్రిపల్లి గ్రామ శివారువద్ద రూరల్ పోలీసుల తనిఖీల్లో పట్టుబడ్డారు. దొంగలించిన 4,78,000 రూపాయల విలువైన 33 కరెంటు మోటార్లు, దొంగతనాలకు ఉపయో గించిన 5 కార్లను, 2 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకిన వారిని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్పీ తెలిపారు. పరారీలో ఉన్న కామా రెడ్డికి చెందిన సోహెల్‌ను త్వరలోనే పట్టుకుంటామన్నారు. వేముల వాడ డీఎస్పీ నాగేంద్రచారి, సీఐ శ్రీనివాస్, ఎస్సై మారుతి ఉన్నారు.

సింగాపూర్‌లో దొంగల హల్‌చల్

హుజూరాబాద్‌రూరల్, ఫిబ్రవరి 16: మండలంలోని సింగాపూర్‌లో తాళం వేసి ఉన్న ఇళ్లే లక్ష్యంగా దొంగలు శుక్రవారం చోరీలకు పాల్పడ్డారు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ప్రమీల అనే మహిళ ఇంట్లోకి దొంగలు చొరబడి రూ.95 వేలు విలువ చేసే బంగారం, నగదు ఎత్తుకెళ్లారు. అలాగే వేణుగోపాల్‌రెడ్డి అనే వ్యక్తి ఇంటి తాళాలను పగలగొట్టి విలువైన సామగ్రిని ఎత్తుకెళ్లారు. దొంగతనం దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డు అయిననట్లు గ్రామస్థులు తెలిపారు. దొంగతనంపై బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

తంగళ్లపల్లి మండలం లక్ష్మీపూర్‌లో

తంగళ్లపల్లి: తంగళ్లపల్లి మండలం లక్ష్మీపూర్ గ్రామంలో రెండిళ్లలో చోరీ జరిగింది. లక్ష్మీపూర్ కాలనీకి చెందిన పసుల నర్సయ్య ఇంటి తాళం పగల గొట్టి బీరువాలో ఉన్న అర తులం బంగారంతోపాటు 20 తులాల వెండి ఆభరణాలు, రూ. 9 వేలు నగదు ఎత్తుకెళ్లారు. అదే విధంగా అట్టెల నర్సయ్య ఇంటి తాళం పగలగొట్టిన దొంగలు రూ.3 వేల నగదును దొంగతనం చేశారు. పక్కనే పసుల మల్లేశం ఇంటి తాళం పగలగొట్టి చోరీకి యత్నించారు. విషయం తెలుసుకున్న సీఐ సదన్‌కుమార్ చోరీకి గురైన ఇళ్లను పరిశీలించారు. దొంగల ఆచూకీ కోసం క్లూస్ ఆధారాలు సేకరించింది.

తాటి చెట్టు పైనుంచి పడి గీత కార్మికుడికి గాయాలు

జమ్మికుంట రూరల్, ఫిబ్రవరి 16: జమ్మికుంట మండలం రంగమ్మపల్లి గ్రామానికి చెందిన బాలసాని శ్రీనివాస్ ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుంచి కింద పడి తీవ్ర గాయాల పాలయ్యాడు. వృత్తిలో భాగంగా పెద్దంపల్లిలో తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదం చోటు చేసుకుంది. గమనించిన తోటి గీత కార్మికులు మెరుగైన చికిత్స నిమిత్తం హన్మకొండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రభుత్వం స్పందించి గీత కార్మికుడిని ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు.

దాడి కేసులో నిందితుడికి మూడేళ్ల జైలు

సిరిసిల్ల క్రైం, ఫిబ్రవరి 16: కోనరావుపేట మండలంలోని వట్టిమల్ల గ్రామంలో దాడి కేసులో నిందితుడికి మూడేళ్ల జైలు శిక్ష విధిస్తూ సిరిసిల్ల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ప్రవీణ్ శుక్రవారం తీర్పు చెప్పారు. ఎస్సై ఆంజనేయులు వివరాల ప్రకారం... 27 జూలై 2017న వట్టిమల్ల గ్రామానికి చెందిన బండ రాజు, కుమ్మరి మల్లయ్య కలిసి వైన్ షాప్‌లో మద్యం కొనుగోలు చేశారు. ఆ సమయంలో కోనరావుపేటకు చెందిన బాబు అకారణంగా బండ రాజుపై బాటిల్, రాళ్లతో దాడి చేశాడు. ఈ దాడిలో తప్పించుకునేందుకు ప్రయత్నించిన రాజు ప్రహరీ పైనుంచి దూకగా కుడికాలు విరిగిపోయింది. ఈ సంఘటనపై అప్పటి ఎస్సై రమేశ్‌నాయక్ కేసు నమోదు చేశారు. సాక్షులను విచారించి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరపున పీపీ సందీప్ వాదించగా కోర్టు కానిస్టేబుల్ మోహన్ సాక్షులను ప్రవేశపెట్టారు. కేసు పూర్వపరాలను పరిశీలించిన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ప్రవీణ్ నిందితుడు బాబుపై నేరం రుజువు కావడంతో మూడేళ్ల జైలు శిక్షతోపాటు రూ.5వేల జరిమానా విధించారు.

విద్యుత్ చౌర్యం కేసులో ఒకరికి శిక్ష

కరీంనగర్ క్రైం, ఫిబ్రవరి 16: జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రానికి చెందిన పైండ్ల అంజయ్యకు విద్యుత్ చౌర్యం కేసులో జైలు శిక్ష, జరిమానా విధించారు. అంజయ్య విద్యుత్ చౌర్యం చేస్తూ ట్రాన్స్‌కో అధికారులకు పట్టుబడిన కేసులో జగిత్యాల జిల్లా మొదటి అదనపు న్యాయమూర్తి 10,896 రూపాయల జరిమానా లేదా 4 నెలల జైలుశిక్ష విధించినట్లు ట్రాన్స్‌కో విజిలెన్స్ ఎస్ఐ తాండ్ర నరేష్ తెలిపారు.

కాళేశ్వరం జలాలతో అన్నపూర్ణ రిజర్వాయర్ నింపాలి



పెద్దలింగాపూర్‌లో రాస్తారోకో చేస్తున్న రైతులు

ఇల్లంతకుంట, ఫిబ్రవరి 16: మండలంలోని అనంత గిరి సమీపంలోని అన్నపూర్ణ రిజర్వాయర్‌ను కాళేశ్వరం జలాలతో నింపాలని రైతులు డిమాండ్ చేశారు. అన్నపూర్ణ రిజర్వాయర్ దిగువన వ్యవసాయ భూములు ఉన్న పెద్దలింగాపూర్, అనంతగిరి గ్రామాలకు చెందిన రైతులు శుక్రవారం పెద్దలింగాపూర్ సమీపంలో రాస్తారోకో చేపట్టారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నపూర్ణ రిజర్వాయర్‌లో నీరు ఉంటుందని భావించి పంటలు వేశామన్నారు. రిజర్వాయర్ నీరు డెడ్ స్టోరేజీకి చేరడంతో ఇప్పటికే పంటలు ఎండిపోయాయన్నారు. పంటలు ఎండిపోతున్నా ప్రభుత్వం పట్టించుకోదా? అని ప్రశ్నిం చారు. రిజర్వాయర్‌లో నీరు ఉంటే భూగర్భ జలాలు పెరగడంతో పాటు సీపేజీ నీటితో ఏటా పంటలు పండుతున్నాయని, ప్రభుత్వం వెంటనే స్పందించి మధ్యమానేరు నుంచి నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

విషయం తెలుసుకున్న పోలీసులు సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్తామని నచ్చజెప్పడంతో రైతులు ఆందోళన విరమించారు. కార్యక్రమంలో రైతులు అమ్ముల అశోక్‌యాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, రమణారెడ్డి, మల్లవ్వ, పోచవ్వ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో రిటైర్డ్ కార్మికుడి మృతి

కోల్‌సిటీ, ఫిబ్రవరి 16: గోదావరిఖని గంగానగర్‌లో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి రెడ్డిపాక మొండయ్య మృతి చెందినట్టు వన్‌టౌన్ ఎస్ఐ సమ్మయ్య తెలిపారు. ఉదయ్ నగర్‌లో గురువారం సాయంత్రం పెరుగు కొనుగోలు చేసుకుని రాజీవ్ రహదారి దాటుతుండగా మంచిర్యాల నుంచి గోదావరిఖనికి ద్విచక్ర వాహనంపై వస్తున్న మార్కండేయకాలనీకి చెందిన మురళీధర్ అనే వ్యక్తి మొండయ్యను ఢీకొట్టడంతో అతని డివైడర్‌పై పడి తీవ్రంగా గాయపడ్డాడు. అతన్ని గోదావరిఖని ప్రభుత్వాసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం కోసం కరీంనగర్‌కు తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందినట్టు ఎస్ఐ తెలిపారు. మృతుడి అల్లుడు చంద్రగిరి రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

డ్రంకెన్ డ్రైవ్ కేసులో ముగ్గురికి జైలు శిక్ష

కరీంనగర్ క్రైం, ఫిబ్రవరి 16: మోతాదుకు మించి అధికంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పోలీసుల తనిఖీలలో పట్టుబడిన ముగ్గురు వాహన దారులకు జైలుశిక్ష పడిందని కరీంనగర్ ట్రాఫిక్ ఏసీపీ ఎండీ సర్వర్ తెలిపారు. ఇటీవల పట్టుబడిన 12 మంది వాహనదారులను శుక్రవారం కరీంనగర్ ము న్సిఫ్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచగా ఒకరికి 10 రోజులు, మరొకరికి ఐదు రో జులు, ఇంకొకరికి మూడు రోజుల వంతున జైలుశిక్ష లేదా మొత్తం రూ. 7,500 ల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారని తెలిపారు. మిగతా 9 మంది వాహనదారులకు రూ. 14వేలు జరిమానా విధించారని తెలిపారు.

రేషన్ బియ్యం పట్టివేత

కోల్‌సిటీ, ఫిబ్రవరి 16: గోదావరిఖని తిలక్‌నగర్‌లోని ఓ ఇంట్లో అక్రమంగా నిల్వ చేసిన 30 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని శుక్రవారం గోదావరిఖని టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకుని వన్‌టౌన్ పోలీసులకు అప్పగించారు. మోహన్ గుప్తా చుట్టు పక్కల వారి వద్ద నుంచి బియ్యాన్ని కొనుగోలు చేసి తిలక్‌నగర్‌లోని ఓ ఇంట్లో నిల్వ చేయగా టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకుని వన్‌టౌన్ పోలీసులకు అప్పగించారు.

కేబుల్‌బ్రిడ్జి ఐలాండ్ వద్ద సిమెంట్ లారీ బోల్తా

కరీంనగర్ క్రైం, ఫిబ్రవరి 16: కరీంనగర్ శివారులోని రాజీవ్ రహదారిపై కేబుల్‌బ్రిడ్జి ఐలాండ్ వద్ద గురువారం అర్ధరాత్రి సిమెంట్ లారీ ట్యాంకర్ అదుపుతప్పి బోల్తా పడింది. గోదావరిఖని వైపు నుంచి హైదరాబాద్ వైపునకు వెళుతున్న సిమెంట్ ట్యాంకర్ ఐలాండ్ వద్ద టర్న్ చేసే సమయంలో అదుపుతప్పి బోల్తాపడగా డ్రైవర్‌కు స్వల్పంగా గాయాలయ్యాయని పోలీసులు తెలి పారు. ఐలాండ్ వద్ద రోడ్డుపై భారీ ట్యాంకర్ బోల్తా పడటంతో రాజీవ్ రహదారిపై గోదావరి ఖని నుంచి హైదరాబాద్ వైపునకు వెళ్లే వాహనాలకు తీవ్ర ఇబ్బంది కలిగింది. రాత్రి నుంచి పలుమార్లు వాహనాలు భారీ సంఖ్యలో నిలిచి పోగా పోలీసులు సాయంత్రం ట్యాంకర్‌ను తొలగించి వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నారు.



బోల్తాపడ్డ సిమెంట్ లారీ

నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో ఉపన్యాస పోటీలు

గణేశ్‌నగర్, ఫిబ్రవరి 16: జాతీయ యువజన పార్లమెంటు ఉత్సవాల్లో భాగంగా జాతీయస్థాయి ఉపన్యాస పోటీలను నిర్వహి స్తున్నట్టు తెలిపారు. నెహ్రూ యువ కేంద్రం జిల్లా యువజన అధికారి ఎం వెంకటరాంబాబు తెలిపారు. ఈ పోటీలను కొన్ని జిల్లాల వారిగా విభజించి ఆన్‌లైన్ ద్వారా ఈ పోటీలను నిర్వహి స్తోంది. ఈ పోటీల్లో విజేతలు రాష్ట్రస్థాయికి, రాష్ట్రస్థాయిలో గెలిచిన వారు జాతీయస్థాయి పోటీలకి ఎంపిక అవుతారు.జాతీయ స్థాయిలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రెండు లక్షల నగదు, రెండో బహుమతి లక్ష యభైవేయిలు, మూడో బహుమతి లక్ష రూపాయలు, ప్రోత్సాహక బహుమతులు ఇద్దరికీ 50 వేల చొప్పున ఇవ్వబడతా యని తెలిపారు. ఫిబ్రవరి 1వ తేదీ 2024 నాటికి అభ్యర్థుల వయస్సు 18 నుంచి 25 సంవత్సరాల మధ్యలో ఉండాలని, మై యువ భారత్ అనే కేంద్ర ప్రభుత్వ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు మాత్రమే అర్హులని తెలిపారు.

ఉమ్మడి కరీంనగర్, ఉమ్మడి ఆదిలాబాద్, ఉమ్మడి నల్గొండ జిల్లాల అభ్యర్థులకు ఆన్‌లైన్‌లో ఈ పోటీలను నిర్వహించడం జరుగుతుం దని తెలిపారు. అభ్యర్థులు 19వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు www.mybharat.gov.in వెబ్‌సైట్ ద్వారా అనే రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఈ పోటీలు 20వ తేదీ ఉదయం 11 గంటలకు ఆన్‌లైన్ ద్వారా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇతర వివరాలకు జిల్లా యువజన అధికారి, నెహ్రూ యువ కేంద్రం, కరీంనగర్ ఆఫీసు సమయాల్లో సంప్రదించవచ్చని తెలిపారు.

గుండెపోటుతో సీసీఆర్‌బీ ఎస్ఐ మృతి



ఎస్ఐ లింగారెడ్డి (ఫైల్)

కరీంనగర్ క్రైం, ఫిబ్రవరి 16: సైదాపూర్ మండలం రాయికల్ గ్రామానికి చెందిన లింగారెడ్డి అనే ఎస్ఐ శుక్రవారం కరీంనగర్ తిరుమల్‌నగర్‌లో తన ఇంటిలో గుండెపోటుతో మరణించాడు. ఆయనకు భార్య, కొడుకు, కూతురులు ఉన్నారు. లింగారెడ్డి కుటుంబ సభ్యులను అడిషనల్ డీసీపీ సి రాజు పరామర్శించారు. ఎస్ఐ లింగారెడ్డి కామారెడ్డి నుంచి బదిలీపై కరీంనగర్ సీసీఆర్‌బీ ఎస్ఐగా వచ్చారు. గురువారమే ఆయన విధులకు రిపోర్ట్ చేశారు. లింగారెడ్డి అంత్యక్రియలకు ఆర్థిక సహాయాన్ని అందించారు. కుటుంబసభ్యులు ధైర్యంగా ఉండాలని, పోలీసుశాఖ వారికి అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీతో పాటు సీసీఆర్‌బీ ఏసీపీ జి విజయ్‌కుమార్, హుజూరాబాద్ ఏసీపీ శ్రీనివాసులు, హుజూరాబాద్ రూరల్ సీఐ సంతోష్‌కుమార్, పోలీస్ వెల్ఫేర్ రిజర్వు ఇన్‌స్పెక్టర్ శ్రీధర్‌రెడ్డి, సైదాపూర్ ఎస్ఐ ఆరోగ్యం, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కార్యకర్తలకు బీఆర్‌ఎస్ అండ



చెక్కు అందజేస్తున్న లక్ష్మీనరసింహారావు

వేములవాడ టౌన్, ఫిబ్రవరి 16: కార్యకర్తలకు పార్టీ అండగా నిలుస్తుందని బీఆర్‌ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనర సింహారావు అన్నారు. వేములవాడ అర్బన్ మండలం సంకేపల్లికి చెందిన కాచం ప్రభాకర్ గతేడాది రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో పార్టీ సభ్యత్వం ద్వారా మంజూరైన బీమా చెక్కును శుక్రవారం ప్రభాకర్ కూతురు అక్షితకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్త చనిపోతే రెండు లక్షల రూపాయల బీమా అందిస్తున్న ఏకైక పార్టీ దేశంలో బీఆర్‌ఎస్ ఒక్కటేనన్నారు. వైస్ ఎంపీపీ అర్‌సిరావు, సెస్ డైరెక్టర్ హరి చరణ్‌రావు, ప్రధాన కార్యదర్శి సిలువేని మల్లేశం, మండల ఉపాధ్యక్షుడు కనకరాజు, నాయకులు బూర బాబు, వేణుగోపాల్‌రావు, నాగుల రాము, బండారి శ్రీనివాస్, మల్లేశం, పర్శరం, ఎల్లయ్య, శ్రీధర్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం విధానాలతో వీధిన పడిన ఆటో డ్రైవర్లు

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 16: కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలతో ఆటో డ్రైవర్లు వీధిన పడ్డారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య ఆరోపించారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో శుక్రవారం మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టంతో ఆటో డ్రైవర్లు ఉపాధి కోల్పోయి బతుకలేని దుస్థితి దాపురించిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.12 వేలు అందించి ఆదుకోనుందన్నారు. ప్రతి పక్ష పార్టీలు ఆటో డ్రైవర్లను ఆగం చేస్తూ ఆందోళనకు ఉసిగొల్పుతున్నాయని ఆరోపించారు. ఆటో డ్రైవర్లు ధైర్యంగా ఉండాలని, ఉపాధి అవకాశాలు కల్పించడంతోపాటు ఆర్థిక భరోసా కల్పించనుందని పేర్కొన్నారు. సమావేశంలో నాయకులు లక్ష్మారెడ్డి, లింగాగౌడ్, రాంరెడ్డి, బాబు పాల్గొన్నారు.

వక్ఫ్ బోర్డు చైర్మన్‌కు మైనార్టీ నాయకుల సన్మానం

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 16: రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్‌గా నియమితులైన గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన అజ్మతుల్లహుస్సేన్‌ను ఎల్లారెడ్డిపేట మైనార్టీ నాయకులు శుక్రవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించారు. మైనార్టీ సంక్షేమం కోసం పాటు పడాలని కోరారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు సాహెబ్, రఫీక్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

బోరు మోటారు ప్రారంభం

తంగళ్లపల్లి, ఫిబ్రవరి 16: తంగళ్లపల్లి మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రెస్‌క్లబ్ భవనం వద్ద బోరు మోటారును సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి, జడ్పీటీసీ పూర్మాణి మంజుల లింగారెడ్డి ప్రారంభించారు. జడ్పీటీసీ మంజుల రూ.2లక్షల జడ్పీ నిధులు మంజూరు చేయడంపై ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు దొంతుల అంజనేయులు, సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు వైద్య శివప్రసాద్, జల్గం ప్రవీణ్, మునిగెల రాజు, నేరెల్ల నర్సింగంగౌడ్, ప్రెస్‌క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు దొంతుల అంజనేయులు, రంగు శ్యాం, ఉపాధ్యాక్షుడు సిరిపాక ప్రణయ్, సహాయ కార్యదర్శి దుబ్బాక రాజు పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవో, తహసీల్దార్‌కు కాంగ్రెస్ నాయకుల సన్మానం

ముస్తాబాద్, ఫిబ్రవరి 16: నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ముస్తాబాద్ మండల ఎంపీడీవో భాస్కరశర్మ, తహసీల్దార్ సురేశ్‌ను కాంగ్రెస్, అంబేద్కర్ దళిత సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యెల్ల లబాల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు గజ్జెల రాజు, పలు పార్టీ నాయకులు ఏనుగు వేణు, చెల్లపూర్ మహేందర్, ఎద్దండి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీగా చేసిన అభివృద్ధి ఏమిటి?

తంగళ్లపల్లి, ఫిబ్రవరి 16: ఎంపీగా గెలిచి సిరిసిల్ల నియోజక వర్గానికి ఎన్ని నిధులు ఇచ్చారో బండి సంజయ్ శ్వేత పత్రం విడుదల చేయాలని తాజా మాజీ సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు మాట్ల మధు డిమాండ్ చేశారు. శుక్రవారం తంగళ్లపల్లి మండల కేంద్రంలో ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి మాట్లాడారు. దేవుని పేరు చెప్పి ఓట్ల రాజకీయం చేయడం తప్ప బండి సంజయ్‌కి అభివృద్ధి తెలియదన్నారు. బీఆర్‌ఎస్ నాయకులు కొయ్యడ రమేశ్, సిలివేరి చిరంజీవి. అత్మకూరి చంటి, బండి దేవేందర్‌యాదవ్, బల్లెపు సిద్దన్న, హమీద్ తదితరులు ఉన్నారు.

నిరుద్యోగులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 16: ఎన్నికల హామీలో ఇచ్చిన ఉద్యోగ క్యాలెండరును ప్రకటించకుండా మాజీ సీఎం కేసీఆర్ హయాంలో నిర్వహించిన ఉద్యోగ నియామక పత్రాలను అందిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేస్తోందని బీఆర్‌ఎస్ యువజన, విద్యార్థి విభాగం నాయకులు మండిపడ్డారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని జడ్పీటీసీ కార్యాలయంలో శుక్రవారం మాట్లాడారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో ఉద్యోగ నియామకాల కోసం నిర్వహించిన ఫలితాల్లో ఎంపికైన అభ్యర్థులకు పత్రాలు అందించి తాము ఉద్యోగాలు భర్తీ చేస్తున్నామని పేర్కొనడం హాస్యాస్పదమన్నారు. నాయకులు దేవరాజు, అనిల్, సతీష్, తిరుపతినాయక్, మధు, ప్రమోద్, కల్యాణ్ పాల్గొన్నారు.

అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా చూడాలి

ఇల్లంతకుంట, ఫిబ్రవరి 16: అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా చూడాలని ఎంపీపీ ఊట్కూరి వెంకటరమణారెడ్డి సూచించారు. ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసమూర్తి శుక్రవారం ఎంపీపీని కలిశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ తీగల పుష్పలత, ఏతం అజారుద్దీన్. మామిడి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలు చేపట్టిన ఎస్‌బీ డీఎస్పీ మహేశ్‌బాబు

సిరిసిల్ల క్రైం, ఫిబ్రవరి 16: జిల్లా స్పెషల్ బ్రాంచి డీఎస్పీగా జి.మహేశ్‌బాబు శుక్రవారం కరీంనగర్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఎస్పీ అఖిల్ మహాజన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిశారు. ఇదే రోజు వరంగల్ కమిషనరేట్‌లో ఏఆర్ డీఎస్పీగా విధులు నిర్వహించిన గంగాధర్ జిల్లా ఆర్మ్‌డ్ రిజర్వు డీఎస్పీగా బాధ్యతలు చేపట్టారు. మరోవైపు వరంగల్ కమిషనరేట్‌లో ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసిన శ్రీనివాస్ డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వీరు ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిశారు.

కదంతొక్కిన కార్మికులు



సిరిసిల్ల ప్రదర్శనలో కార్మికులు, నాయకులు

సిరిసిల్ల టౌన్, ఫిబ్రవరి 16: దేశవ్యాప్త కార్మికుల సమ్మె, గ్రామీణ బంద్‌లో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలో జాయింట్ ప్లాట్‌ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో కార్మిక చట్టాలు, హక్కుల పరిరక్షణ కోసం కార్మికులు కదంతొక్కారు. సిరిసిల్ల పట్టణం ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల క్రీడా మైదానం నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఆర్డీవో కార్యాలయం ఎదుట కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ మహాధర్నా చేపట్టారు. అనంతరం ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. జాయింట్ ప్లాట్‌ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో చేపట్టిన మహాధర్నాలో మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గం ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి నాయకులు వేర్వేరుగా మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వినోద్‌కుమార్ మాట్లాడుతూ కార్మికులపై చిత్తశుద్ధితో పనిచేసే నాయకత్వాన్ని గుర్తించాలన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చేదోడు వాదోడుగా ఉంటామన్నారు. రైల్వేశాఖ, ప్రభుత్వ బ్యాంకులలో లక్షల్లో ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని ఎందుకు కేంద్ర ప్రభుత్వం భర్తీ చేయలేకపోతుందో చెప్పాలని డిమాండ్ చేశారు. రైల్వేను మోదీ ప్రభుత్వ ప్రైవేటు పరం చేస్తోందన్నారు. అనంతరం కేకే మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా, మతతత్వ విధానాలతో వెళ్తున్న మోదీ ప్రభుత్వాన్ని గద్దెదించే వరకు పోరాటాలను కొనసాగించాలన్నారు. ట్రేడ్ యూనియన్స్ జిల్లా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేఖ విధానాలకు నిరసనగా దేశావ్యాప్త సమ్మెను నిర్వహించినట్లు చెప్పారు. వివిధ రంగాలలోని కార్మికులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాని నిరసన కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. డిమాండ్లను ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు పట్టణ అధ్యక్షుడు పంతం రవి, సీపీఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్, సీపీఐటీయూ జిల్లా కార్యదర్శి కోడం రమణ, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు అజ్జ వేణు, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షురాలు గొట్టె రుక్మిణి, బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు వెంగళ శ్రీనివాస్, ఏఐఎఫ్‌టీయూ(న్యూ)రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సోమిశెట్టి దశరథం, ఏఐసీటీయూ జిల్లా నాయకులు సిరిమల్లె జనార్దన్, రాపెల్లి మధు, తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం జిల్లా అధ్యక్షుడు మీసం లక్ష్మన్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, టీపీసీసీ సభ్యుడు నాగుల సత్యనారాయణ, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు, చేనేత సెల్ జిల్లా అధ్యక్షుడు గోనె ఎల్లప్ప, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, టీఎస్‌ఎస్‌ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షుడు మోతె రాజిరెడ్డి, వీర్నపల్లి ఎంపీటీసీ మల్లారపు అరుణ్, నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

● సిరిసిల్ల పట్టణం ఆర్డీవో కార్యాలయం ఎదుట జాయింట్ ప్లాట్‌ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో దేశవాప్త కార్మికుల సమ్మెలో భాగంగా చేపట్టిన ధర్నాలో బీఆర్‌ఎస్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గం ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి తారసపడ్డారు. ఎడమోహం పెడమోహంగా ఇరువురు కరచాలం చేసుకొని బాగున్నార అంటూ పలకరించుకొని వెనుదిరగడం అక్కడే ఉన్న బీఆర్‌ఎస్, కాంగ్రెస్, వామపక్షాల నాయకులు, కార్యకర్తలు నివ్వరపోయారు.

కార్మికుల పొట్టకొడుతున్న కేంద్ర ప్రభుత్వం

వేములవాడ టౌన్: కార్మికుల పొట్టకొడుతున్న బీజేపీ ప్రభుత్వాన్ని గద్దెదించాలని ఏఐటీయూ జిల్లా నాయకుడు కడారి రాములు అన్నారు. వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ బస్టాండ్ నుంచి వేములవాడ తహసీల్దార్ కార్యలయం వరకు దేశ వ్యాప్త సమ్మె గ్రామీణ భారత్ బంద్ కార్మిక ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ, అంగన్‌వాడీ, ఏఎన్‌ఎం, పవర్‌లూం, బీడీ, హమాలీ, మధ్యాహ్న భోజన పథకం, మున్సిపల్, గ్రామపంచాయతీతోపాటు పలు రంగాల్లోని కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు కృషి చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల న్యాయమైన డిమాండ్‌లను వెంటనే పరిష్కరించాలన్నారు. ఎన్నికల సమయంలోనే బీజేపీ ప్రభుత్వానికి కార్మికులు, ప్రజలు గుర్తు వస్తారన్నారు. నల్లధనాన్ని తెచ్చి ప్రజలకు పంచుతానని చెప్పిన మోదీ బ్యాంకులను ప్రైవేటీ కరణకు కట్టబెట్టాడని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎగుమంటి ఎల్లారెడ్డి, జవ్వాజి విమల, ముక్తికాంతం అశోక్, ప్రశాంత్, బాబు, గుర్రం అశోక్, గురిజాల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న వినోద్‌కుమార్



మాట్లాడుతున్న కేకే మహేందర్‌రెడ్డి



వేములవాడలో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

ధాన్యానికి రూ.500 బోనస్ ఇచ్చే వరకు పోరాటం



సిరిసిల్లలో మాట్లాడుతున్న వినోద్‌కుమార్

సిరిసిల్ల టౌన్, ఫిబ్రవరి 16: రైతాంగానికి అండగా నిలబడతామని, ఎంఎస్‌పీకి అదనంగా క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇచ్చే వరకు పోరాటం చేస్తామని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. శుక్రవారం సిరిసిల్ల పట్టణం బీఆర్‌ఎస్ కార్యాలయంలో విలేకరు సమావేశంలో మాట్లాడారు. రాజకీయాలలో గెలుస్తాం.. ఓడుతామని, ప్రభుత్వాలు వస్తాయి పోతాయని అన్నారు. ఎవరూ ఎల్లాకాలం అధికారంలో ఉండరని, కొంత మందికి కొత్త సమయం వస్తుందని అన్నారు. 'మేము ఓడిపోతామని అనుకున్నామా? ఓడి పోయాం' అది ప్రజలు నిర్ణయించారు. ప్రతి పక్షంలో ఉంటున్నామన్నారు. బీఆర్‌ఎస్ రాష్ట్రంలో ఓడినా ఇంటి దగ్గర ముడుసుకొని పడుకోవడం లేదని, ప్రజల మధ్య ఉంటున్నామని అన్నారు. ప్రజల కష్టాలను లేవనెత్తుతామని, చర్చిస్తామని అన్నారు. తెలంగాణలో జిల్లాకో నవోదయ విద్యాలయాలు ఉండాలని, 32 జిల్లాల్లో తొమ్మిది మాత్రమే ఉన్నాయని అన్నారు. తెలంగాణలో నవోదయ విద్యాలయాల కోసం నాడు ముఖ్యమంత్రి కేసీఆర్ కేంద్ర ప్రభుత్వానికి లేఖలు రాశారని, ఎంపీగా గతంలో పదుల సంఖ్యలో తిరిగానని అన్నారు. ప్రస్తుత బీజేపీ నలుగురు ఎంపీలు కేంద్ర ప్రభుత్వాన్ని ఒక్కరోజైనా అడిగారా? అని ప్రశ్నించారు. బీజేపీ ఎంపీలు అడిగినట్లయితే జిల్లాకు నవోదయ విద్యాలయం వస్తుండేదని, అవి మాట్లాడకుండా పర్యటనల పేరిట తిట్ల పురాణాలతో ఎన్నిరోజులు రాజకీయాలు చేస్తారని ప్రశ్నించారు. మళ్లీ ప్రజల మన్ననలను పొందుతామని, ప్రజలే గెలిపిస్తారని అన్నారు. కేసీఆర్, కేటీఆర్, తనపై బండి సంజయ్ అనవసరమైన విమర్శలు చేయడం మానుకోవాలన్నారు. పొత్తులు పార్టీ అధ్యక్షుల చేతుల్లో ఉంటాయన్నారు. తన భార్య మాధవి డాక్టర్‌గా 30 ఏళ్ల నుంచి హైదరాబాద్‌లో ప్రాక్టీస్ చేస్తోందని, ప్రభుత్వానికి ఐటీ కడుతూ ఆమె తల్లిగారి గ్రామం నర్సింగాపూర్‌లో 20 ఎకరాల భూమిని డబ్బులిచ్చి కొనుగొలో చేసిందని తెలిపారు. వినోద్‌కుమార్ భార్య పేరిట వందల ఎకరాల భూములు ఉన్నాయంటూ బండి సంజయ్ పనికిరాని వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. హైదరాబాద్‌లో తనకు రూ.500 కోట్ల ఆస్తులున్నాయన్నారని, తీసుకొస్తే మొత్తం నీకే రాసిస్తానని సవాల్ విసిరారు. 2006లో కరీంనగర్ ఎంపీగా, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నపుడు కరీంనగర్ ఆర్టీసీ స్థలంలో అద్దెకు మల్టీప్లెక్స్‌కు అనుమతులిచ్చారన్నారు. సమైక్యాంధ్రప్రదేశ్‌లో ప్రతీ నెల అద్దెకట్టిన మల్టీప్లెక్స్‌లలో అది ఒక్కటేనని అన్నారు. రాష్ట్రంలో ఎంఎస్‌పీకి అదనంగా క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తున్నారా? లేదా? అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. కానిస్టేబుల్, నర్సులు, గురుకుల టీచర్ల ఉద్యోగాలకు గత ప్రభుత్వం నిర్వహిస్తే 24 వేల ఉద్యోగాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చినట్లే వ్యవహరించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇప్పటి వరకు ఉద్యోగల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వలేదన్నారు. తెలంగాణ ప్రజలు పార్లమెంట్ ఎన్నికలకు సన్నద్ధం కావాలని, గులాబీ జెండాను ఆదరించాలని కోరారు. సమావేశంలో జడ్పీ వైస్ చైర్మన్ సిద్దం వేణు, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, బీఆర్‌ఎస్ నాయకులు అక్కరాజు శ్రీనివాస్, గజభీంకర్ రాజన్న, బొల్లి రామ్మోహన్, మల్లారెడ్డి, మ్యాన రవి, జక్కుల నాగరాజు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

కోనరావుపేట, ఫిబ్రవరి 16 : కోనరావుపేట మండలం మల్కపేట గ్రామంలో అక్రమంగా తరలిస్తున్న ఇసుక ఇసుక ట్రాక్టర్‌ను కోనరావుపేట పోలీసులు పట్టుకున్నారు. ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ నుంచి మల్కపేటకు తీసుకువచ్చిన ఇసుక ట్రాక్టర్లు పట్టుకున్నట్లు ఎస్సై అంజనేయులు తెలిపారు.

పాఠశాలల్లో జిల్లా మానిటరింగ్ టీం తనిఖీ

రుద్రంగి, ఫిబ్రవరి 16 : రుద్రంగి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కృష్ణవేణి టాలెంట్ స్కూల్, కేరళ హైస్కూల్‌ను జిల్లా మానిటరింగ్ టీం శుక్రవారం తనిఖీ చేసింది. పిన్సిపాల్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి బండి సంజయ్ కృషి

కోనరావుపేట, ఫిబ్రవరి 16: బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కోనరావుపేట మండల అభివృద్ధికి కృషి చేశారని ఆ పార్టీ నాయకులు అన్నారు. శుక్రవారం బీజేపీ జిల్లా నాయకుడు గోపాడి సురేందర్‌రావు, మండల అధ్యక్షుడు గొట్టే రామచంద్రం విలేకరుల సమావేశంలో అభివృద్ధికి సంబంధించిన వివరాలు వెల్లడించారు. బండి సంజయ్ మండలానికి ఏం చేశారో చెప్పాలని కాంగ్రెస్ నాయకులు విమర్శించారన్నారు. మండల అభివృద్ధికి 6.65 కోట్లు పీఎంజీఎస్‌వై వచ్చాయన్నారు. 26 లక్షలు మండల అభివృద్ధికి ఖర్చు చేశారన్నారు. ఉపాధి హామీ, రైతు వేదికలు, శ్మశాన వాటికలు, కేంద్ర ప్రభుత్వం నిధులతోనే నిర్మించారన్నారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు జింక వెంకటి, బింద్రే శ్రీనివాస్, వెలిశాల రవి తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌తోనే నిర్వాసితుల సమస్యలు పరిష్కారం

వేములవాడ టౌన్, ఫిబ్రవరి 16: గత ప్రభుత్వ హయాంలో నిర్వాసితులకు అన్యాయం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వంలో సమస్యలు పరిష్కారం అవుతాయని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రం రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్‌రావు అన్నారు. వేములవాడ మండలం అనుపురంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పదిహేను ఏళ్లగా నిర్వాసితుల సమస్యలపై గత ప్రభుత్వ నేతలు అసెంబ్లీలో చర్చించలేదన్నారు. నిర్వాసితుల ప్యాకేజీ గురించి ప్రస్తావించలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అతి తక్కువ సమయంలో మొదటి అసెంబ్లీ సమావేశాల్లోనే ప్రభుతవ విప్ ఆది శ్రీనివాస్ నిర్వాసితుల గురించి అసెంబ్లీలో మాట్లాడడం అభినందనీయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 5 లక్షల ఇస్తామని హామీ ఇవ్వడంతో నిర్వాసితుల తరుపున ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. చిట్ల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

కుల బహిష్కరణ చేస్తే చర్యలు

ముస్తాబాద్, ఫిబ్రవరి 16 : కుల బహిష్కరణ చేస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవని సిరిసిల్ల డీఎస్పీ ఉదయ్‌రెడ్డి అన్నారు. ముస్తాబాద్‌లో పోలీసు స్టేషన్‌లో కుల సంఘాలతో శుక్రవారం సమావేశాన్ని నిర్వహించారు. పంచాయితీ పేరుతో డబ్బులు వసూలు చేయడం చట్ట రీత్యా నేరమన్నారు. సీఐ సదన్ కుమార్, ఎస్సై శేఖర్‌రెడ్డి, పీసీలు తదితరులు పాల్గొన్నారు.

బైక్‌ల నుంచి పెట్రోల్ అపహరణ

ఎల్లారెడ్డిపేట ,ఫిబ్రవరి 16: ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఇంటి ఎదుట నిలిపిన ద్విచక్ర వాహనాల నుంచి గుర్తు తెలియని వ్యక్తులు గురువారం అర్ధరాత్రి పెట్రోల్‌ను తీసుకెళ్లినట్లు స్థానికులు తెలిపారు. మండల కేంద్రంలోని శ్రీనివాస్, రియాజ్, ఆనందంతోపాటు మరో 10 మందికి చెందిన వ్యక్తులు బైకులను ఆరుబయట నిలిపి ఉంచారు. గుర్తుతెలియని వ్యక్తులు పెట్రోల్ ట్యాంక్ పైపులను కోసి ఇందనాన్ని ఎత్తుకెళ్లారని చెప్పారు.

బయట పడుతున్న బీఆర్‌ఎస్ అవినీతి



పార్టీ కండువా కప్పుతున్న కేకే మహేందర్‌రెడ్డి

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 16: పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో సాగించిన అవినీతి బండారం బయట పడుతోందని కాంగ్రెస్ సిరిసిల్ల నియోజక వర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు బండారి బాల్‌రెడ్డితోపాటు పలువురు శుక్రవారం కాంగ్రెస్‌లో చేరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో కాళేశ్వరంతో పాటు మూగజీవాలను వదలకుండా అక్రమాలకు తెరతీశారన్నారు. కాగ్ నివేదికలో బీఆర్‌ఎస్ సర్కారు అవినీతి, అక్రమాలు వెలుగు చూస్తున్నాయన్నారు. రాష్ట్రంలో ఆ నలుగురు, సిరిసిల్ల నియోజక వర్గంలో ఈ నలుగురు దోచుకుని దాచుకున్నారని ఆరోపించారు. ఇక్కడి బీఆర్‌ఎస్ నాయకుల అక్రమ సంపాదనను కక్కిస్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. కాంగ్రెస్‌పై ఉన్న నమ్మకంతో వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు స్వచ్ఛందంగా చేరుతున్నారన్నారు. బీఆర్‌ఎస్‌లో గుర్తింపు ఇవ్వకపోవడంతో ఎల్లారెడ్డిపేట పట్టణ శాఖ అధ్యక్ష పదవికి రాజీనామా చేసి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఫ్యాక్స్ ద్వారా పంపించానని, కాంగ్రెస్ పార్టీలో చేరానని బండారి బాల్‌రెడ్డి పేర్కొన్నారు. నాయకులు నర్సయ్య, లక్ష్మారెడ్డి, లింగాగౌడ్, గౌస్, బుచ్చాగౌడ్, బాబు తదితరులు పాల్గొన్నారు.

డ్రెయినేజీ నిర్మాణంతో తొలగనున్న వరదనీటి ఇబ్బందులు

ఇల్లంతకుంట, ఫిబ్రవరి 16: వరదనీటి ఇబ్బందులు తొలగించడానికి డ్రెయినేజీ నిర్మాణం చేపట్టినట్లు ఎంపీపీ ఊట్కూరి వెంకటరమణారెడ్డి అన్నారు. మండలకేంద్రంలో శుక్రవారం రూ.38.5లక్షల అంచనాలతో డ్రెయినేజీ నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ వర్షాకాలంలో వరదనీటితో వ్యాపారులు, ప్రజలు తీవ్రంగా ఇబ్బందిపడే వారని, సమస్యను గుర్తించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ నిధులు మంజూరు చేశారని తెలిపారు. మండలంలో సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఎమ్మెల్యే పనిచేస్తున్నారన్నారు. ప్రాధాన్య క్రమంలో నిధులు మంజూరవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఒగ్గు నర్సయ్యయాదవ్, మాజీ సర్పంచ్ కూనబోయిన బాగ్యలక్ష్మిబాలరాజు, ఏతం అజారుద్దీన్, నాయకులు చిట్టి ఆనందరెడ్డి, మామిడి నరేష్ తదితరులు పాల్గొన్నారు.



ఇల్లంతకుంటలో భూమిపూజ చేస్తున్న ఎంపీపీ

ధర్మపురిలో ఘనంగా రథ సప్తమి వేడుకలు

ధర్మపురి, ఫిబ్రవరి 16: ధర్మపురి క్షేత్రంలో రథ సప్తమి వేడుకలు శుక్ర వారం ఘనంగా నిర్వహించారు. సూర్య భగవానుడి జన్మదినం పురస్కరిం చుకుని ఉదయం వేళలో అనేక మంది భక్తులు పవిత్ర గోదావరి నదిలో స్నానాలు ఆచరించారు. సూర్య భగవానుడికి అర్ఘ్యం వదిలారు. పుణ్య కాలంగా భావించిన భక్తులు గోదావరి పౌరోహితులచే సంకల్పాది పూజలు చేయించుకున్నారు. కొందరు ఉపవాస దీక్షలు చేపట్టారు. గోదావరి నది స్నానఘట్టాల వద్ద సైకత లింగాలు ఏర్పాటు చేసి జలంతో అభిషేకం జ రిపి పూజించారు. స్థానిక లక్ష్మీ నృసింహ స్వామి, అనుబంధ శ్రీ రామలిం గేశ్వర స్వామి ఆలయాలను భక్తులు సందర్శించారు.

నరసింహుని సన్నిధిలో భక్తుల రద్దీ

ధర్మపురి లక్ష్మీ నరసింహుని సన్నిధిలో శుక్రవారం భక్తుల రద్దీ పెరి గింది. భారీగా తరలివచ్చిన భక్తులు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి, అనుబం ధ ఆలయాల్లో స్వామి దర్శనం కోసం క్యూలైన్‌లో వేచి ఉన్నారు. ఆలయా ల్లో అందంగా పూలతో అలంకరణ చేసిన స్వామి వారలకు వేదపండితు లు బొజ్జ రమేష్‌శర్మ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో సం కటాల శ్రీనివాస్, అర్చకులు, సిబ్బంది భక్తులకు తగు సేవలు అందించా రు. ధర్మపురి మున్సిపల్ వైస్‌చైర్మన్ ఆలయ రినోవేషన్ కమిటీ సభ్యులు ఇందారపు రామయ్య, ఉపప్రధాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసాచార్యులు, సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, కమిటీ సభ్యులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

జగిత్యాల టౌన్ : జగిత్యాల జిల్లా కేంద్రంలోని చింతకుంట చెరువు స మీపంలో ఉన్న సూర్య భగవాన్ ధనలక్ష్మి సహిత ధన్వంతరి దేవాల యం లో శుక్రవారం రథ సప్తమి వేడుకలను వేద పండితుల ఆధ్వర్యంలో ఘ నంగా నిర్వహించారు. సూర్య భగవానుడి విగ్రహానికి ఎమ్మెల్యే సతీమణి రాధికతో పాటు భక్తులు క్షీరాభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం పట్టణంలోని బీట్‌బజార్, వాణిన గర్‌ల మీదుగా ఆంజనేయ స్వామి, శివాలయం వరకు స్వామి వారి శోభా యాత్రను కన్నుల పండువగా నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు శంక ర్, రాజన్న, రామచంద్రం, రాజేందర్, నాగరాజు, గుండేటి రాజు ఉన్నారు.

ఆటో కార్మికులకు ఉపాధి కల్పించాలి



గంభీరావుపేటలో రాస్తారోకో చేస్తున్న కార్మికులు

తంగళ్లపల్లి, ఫిబ్రవరి 16: ఆటో కార్మికులకు శాశ్వత ఉపాధి కల్పించాలని మాజీ ఎంపీ బోయినిపల్లి వినోద్‌కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం తంగళ్లపల్లి మండల కేంద్రంలో ఆటో కార్మికుల నిరసనకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో కార్మికులను నెలకు రూ.15 వేలు జీవన భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, నాయకులు గుడూరి ప్రవీణ్, బొల్లి రాంమోహన్, అక్కరాజు శ్రీనివాస్, గజభీంకర్ రాజన్న, మాట్ల మధు, కుంబాల మల్లారెడ్డి, జక్కుల నాగరాజ్, వెంగల శ్రీనివాస్, ఆటో యూనియన్ అధ్యక్షులు యోగేందర్, కార్మికులు తదితరులు ఉన్నారు.

సిరిసిల్ల టౌన్: సిరిసిల్ల పట్టణం పాత బస్టాండ్ సమీపంలోని స్థానిక ఆటో స్టాండ్ వద్ద శుక్రవారం నాన్‌లోకల్ ప్యాసింజర్ ఆటో యూనియన్ నాయకులు, ఆటో కార్మికులతో కలసి ధర్నా చేపాట్టారు. దీంతో లోకల్ ప్యాసింటర్ ఆటో యూనియన్, నాన్‌లోకల్ ప్యాసింజర్ ఆటో యూనియన్ నాయకుల మధ్య వాగ్వాదం చేటు చేసుకుంది. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మహాలక్ష్మి పథకం(మహిళలకు బస్సు ఉచిత ప్రయాణం) ద్వారా నష్టపోతున్నామని ప్రభుత్వం ఆదరించాలని బంద్‌తో పాటు, దేశవ్యాప్త కార్మికుల బంద్‌కు కూడా మద్ధతుగా పిలుపునిస్తే సహకరించడం లేదంటూ నాన్‌లోకల్ ప్యాసింజర్ ఆటో యూనియన్ నాయకులు ఆరోపించారు. సమాచారం లేకుండా బంద్‌కు పిలుపునిచ్చారని లోకల్ ఆటోలకు ఆర్టీసీ బస్సులతో సంబంధం ఉండదని తాము బంద్ చేయమని ఒక వ్యక్తి రెచ్చగొట్టడంతో బంద్‌కు వెళ్లారని తాము బంద్ చేపట్టమంటూ లోకల్ (బస్టాండ్ అడ్డ)ఆటో యూనియన్ అధ్యక్షుడు రెబ్బ శ్రీనివాస్ చెప్పడంతో నాన్‌లోకల్ యూనియన్ నాయకులు అక్కడి నుంచి వెళ్లిపోవడంతో గొడవ సద్దుమనిగింది.

తంగళ్లపల్లి: తంగళ్లపల్లి మండల కేంద్రంలో ఆటో కార్మికులు రాస్తారోకో నిర్వహించారు. జాతీయ కార్మిక సంఘాలు శుక్రవారం సార్వత్రిక సమ్మెకు పిలుపు నివ్వగా ఆటోలను నిలిపి వేసి సమ్మెకు మద్దతు తెలిపారు. అలాగే ఫ్రీ బస్‌తో ఉపాధికి విఘాతం కల్గుతుందని నిరసిస్తూ తంగళ్లపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ముందు సిద్దిపేట-సిరిసిల్ల ప్రధాన రహదారిపై బైఠాయించారు. పోలీసులు బుజ్జగింగి ఆందోళన విరమింప జేశారు.

గంభీరావుపేట: గంభీరావుపేట మండల కేంద్రంలో ఆటో కార్మికులు శుక్రవారం రాస్తారోకో చేపట్టారు. తెలంగాణ అమర వీరుల స్థూపం ఆటో కార్మికులు బైఠాయించి ఆందోళన చేపట్టారు. మహిళలకు ఫ్రీ బస్ కారణంగా మా ఆటోలు నడవక తమ కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆటో కార్మికులు బతుకులు దినదిన గండంగా మారాయని. ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని కోరారు. ఈ ఆందోళనలో ఆటో యూనియన్ అధ్యక్షుడు ఇబాదుల్లాఖాన్, నాయకులు దయాకర్, శ్రీనివాస్, మహేష్, రాజయ్య ఉన్నారు.

ఇల్లంతకుంట: మండలంలోని ఆటో డ్రైవర్లు శుక్రవారం బంద్‌లో పాల్గొన్నారు. మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వాల నిర్ణయాల వల్ల ఆటో డ్రైవర్ల జీవితాలు రోడ్డున పడ్డాయన్నారు. ఆటోలు నడిస్తేనే పూటగడిచే పరిస్థితి ఉన్నందున ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘనాయకులు ఇమ్రాన్. సాయిలు, రాజు, నరేందర్, రాములు తదితరులు పాల్గొన్నారు

ఎల్లారెడ్డిపేట: తమకు జీవనభృతి కల్పించాలని డిమాండ్ చేస్తూ సమ్మెలో భాగంగా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఆటో డ్రైవర్లు శుక్రవారం ఆందోళన నిర్వహించారు. ప్రభుత్వాలు స్పందించి తమను ఆదుకోవాలని ఆటో డ్రైవర్లు డిమాండ్ చేశారు. కోనరావుపేట: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫ్రీ బస్సులు నడపడంతో ఆటో డ్రైవర్లు నష్టపోతున్నారని కోనరావుపేట మండలంలోని నిమ్మపల్లి ఎక్స్ రోడ్ ధర్మారం గ్రామంలో ఆటోలతో రోడ్డుపై నిరసన వ్యక్తం చేసి శుక్రవారం మాట్లాడారు. ప్రభుత్వం మహిళలకు ఫ్రీ బస్సు నడపడంతో ఆటో డ్రైవర్లు ఇబ్బంది పడుతున్నామని అన్నారు.

బోయినపల్లి: మహాలక్ష్మి పథకంతో ఆటో కార్మికుల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి నెలకొందని, తమకు జీవనభృతి కల్పించాలని డిమాండ్ చేస్తూ బోయినపల్లి మండల కేంద్రంలో ఆటో డ్రైవర్లు శుక్రవారం ఆందోళన నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పేరుతో మహాలక్ష్మి పథకం చేపట్టారని దీంతో ఆటో కార్మికులకు కష్టాలు మొదలయ్యాయని అన్నారు. ఆటోలను నడుపుతూ కుటుంబాలను పోషిస్తున్న తమకు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల తీరు వల్ల ఉపాధి కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోసించి ఆటో కార్మికుల కష్టాలు తీర్చాలని ప్రభుత్వాన్ని కోరారు.